# వాస్తవ నేస్తం

తెలుగు దిన పత్రిక

ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా..



విలేకరులు కావలెను

http://vaasthavanestham.com

వాస్తవ నేస్తం తెలుగు దిన పత్రిక

ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...

సంప్రదించండి

తెలంగాణ 8099779988

ఆంధ్రప్రదేశ్ 9985337979

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో

వాస్తవ నేస్తం దిన పత్రికలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన


- జిల్లా బ్యూరో చీఫ్‌లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టలు
- నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
- మండల రిపోర్టర్లు కావలెను



సంపుటి : 2 | సంచిక : 273 | సోమవారం 29 ఏప్రిల్ 2024 | పేజీలు : 8 | వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri


# రేవంత్ సమర్థతకు పరీక్ష!



- ఆగస్టు 15 లోగా రుణమాఫీ సాధ్యమేనా
- పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో రుణమాఫీ అంశమే
- బీజేపీ, బీఆర్ఎస్ రేవంత్ ను టార్గెట్ చేసేందుకు రైతు రుణమాఫీ అంశాన్ని ప్రధానంగా నిలదీస్తున్నాయి
- రుణమాఫీ అమలు కోసం ప్రత్యేకంగా కార్పోరేషన్ ఏర్పాటు చేసి హామీ అమలు చేసేలా రేవంత్ కసరత్తు

హైదరాబాద్

తెలంగాణలో రైతు రుణ మాఫీ అమలు ఎప్పుడు. ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో రుణమాఫీ అంశమే ప్రధాన ప్రచారాస్త్రంగా మారుతోంది. రైతు రుణమాఫీ పైన ప్రతిపక్షాలు నిలదీస్తున్నాయి. ఆగస్టు 15 లోగా అమలు చేస్తానని సీఎం రేవంత్ ప్రమాణం చేస్తున్నారు. ఇదే అంశం పైన బీఆర్ఎస్ - కాంగ్రెస్ మధ్య సవాళ్లు కొనసాగుతున్నాయి. దీంతో, అసలు ఆగస్టు 15 లోగా రుణమాఫీ అమలు సాధ్యమేనా. ఏం జరుగుతోంది. ఏం జరగనుంది. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కు ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా మారుతున్నాయి. రేవంత్ సమర్థతకు పరీక్షగా నిలుస్తున్నాయి. బీజేపీ, బీఆర్ఎస్ రేవంత్ ను టార్గెట్ చేసేందుకు రైతు రుణమాఫీ అంశాన్ని ప్రధానంగా నిలదీస్తున్నాయి. అధికారంలోకి వస్తే డిసెంబర్ 9 నాటికి రుణమాఫీ అమలు చేస్తామని కాంగ్రెస్ ఇచ్చిన హామీని గుర్తు చేస్తున్నాయి. దీంతో, రేవంత్ ప్రతీ సభలోనూ రుణ మాఫీ పైన స్పష్టత ఇస్తున్నారు. ఆగస్టు 15లోగా అమలు చేస్తామని చెబుతున్నారు. రుణమాఫీ అమలు కోసం ప్రత్యేకంగా కార్పోరేషన్ ఏర్పాటు చేసి హామీ అమలు చేసేలా రేవంత్ కసరత్తు చేస్తున్నారు. అయితే, చెబుతున్న సమయంలోగా సాధ్యమేనా అనేది సందేహంగా మారుతోంది. రైతురుణ మాఫీ పైన ప్రభుత్వం కొన్ని కీలక అంశాల పైన స్పష్టత ఇవ్వాల్సి ఉంది. రుణమాఫీ కటాఫ్ తేదీ ఖరారు చేయాల్సి ఉంటుంది. కేసీఆర్ సర్కారు తొలిసారి రుణమాఫీ చేసినప్పుడు 2014 మార్చి 30 వరకు ఉన్న రూ.లక్షలోపు రుణాలను మాఫీ -మిగతా3లో

### రేవంత్ నీకు దమ్ము ధైర్యం ఉంటే..

## హామీలన్నీ అమలు చేయి

- ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ వెంటనే అమలు చేయాలి
- లేకుంటే గద్దె దిగిపో.. తప్పయిపోయిందని లెంప లేసుకో..
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి
- దేశంలో రిజర్వేషన్లు రద్దు చేసే ఉద్దేశ్యం కాంగ్రెస్ పార్టీకే ఉంది
- బీజేపీ మాత్రం డబుల్ డిజిట్ స్థానాల్లో గెలవడం మాత్రం ఖాయం
- పార్టీ లేని చోట కూడా తమ గ్రాఫ్ బాగా పెరిగింది



హైదరాబాద్

అసెంబ్లీ ఎన్నికల వేళ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి.. ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ వెంటనే అమలు చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. నీకు నిజంగా దమ్ము, ధైర్యం ఉంటే ఇచ్చిన హామీలన్నీ అమలు చేయి.. లేకుంటే గద్దె దిగిపో.. తప్పయిపోయిందని లెంప లేసుకోవాలంటూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. మీరు ఇలాంటి అబద్దాలు చెబితే ఊరుకునేదే లేదన్నారు. దేశంలో రిజర్వేషన్లు రద్దు చేసే ఉద్దేశ్యం కాంగ్రెస్ పార్టీకే ఉందన్నారు. ఈ లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఏం చేసినా.. బీజేపీ మాత్రం డబుల్ డిజిట్ స్థానాల్లో గెలవడం మాత్రం ఖాయమని స్పష్టం చేశారు. పార్టీ లేని చోట కూడా తమ -మిగతా3లో



## ఒక్కో నియోజకవర్గానికి ఇద్దరు ఎంపీలు

ఈ చిత్రమైన విషయం తెలుసా?

- స్వాతంత్ర్యం అనంతరం పరిస్థితుల్లో అమలు..
- ఒకే స్థానంలో ఒక జనరల్ ఎంపీ, ఒక రిజర్వేషన్ ఎంపీ
- తొలి రెండు సార్వత్రిక ఎన్నికల్లో కొనసాగిన తీరు..
- 1961 ఎన్నికల నుంచి ప్రస్తుతమున్న తీరులో రిజర్వేషన్లు అమల్లోకి..

-2లో

### ఈ సారి కేంద్రంలో


## వచ్చేది హంగే..

- 15 సీట్లు వస్తే బీఆర్ఎస్‌దే కీలకపాత్ర : కేసీఆర్
- మోసానికి పాల్పడి.. కడియం శ్రీహరి శాశ్వతంగా రాజకీయ జీవితాన్ని సమాధి చేసుకున్నడు
- కడియం శ్రీహరి తన రాజకీయ జీవితాన్ని శాశ్వతంగా సమాధి చేసుకున్నారు: కేసీఆర్
- వరంగల్, హన్మకొండలో బీఆర్ఎస్ రోడ్ షోలో కేసీఆర్
- కడియం శ్రీహరి పార్టీ మారడంపై ప్రశ్నించిన బీఆర్ఎస్ అధినేత
- కేసీఆర్ జైళ్లకు భయపడితే తెలంగాణ వచ్చేదా?
- తెలంగాణ పునర్నిర్మాణం మిగిలే ఉన్నది..
- ఈ ముఖ్యమంత్రికి తెలంగాణ చరిత్ర తెల్వదు, భూగోళం తెల్వదు
- 'కాంగ్రెస్ అడ్డగోలు హామీలిచ్చి ఒక్కటంటే ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు



వరంగల్/హన్మకొండ

లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ వరంగల్, హన్మకొండలో నిర్వహించిన రోడ్ షోకు కేసీఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన కడియం శ్రీహరిపై ధ్వజమెత్తారు. స్టేషన్ ఘన్ పూర్ నుంచి ఒకాయనకు టికెట్ ఇచ్చాం, డిప్యూటీ సీఎం పదవి ఇచ్చాం... కానీ ఇప్పుడు ఎందుకు పార్టీ మారాడు? కడియం శ్రీహరి తన రాజకీయ జీవితాన్ని శాశ్వతంగా సమాధి చేసుకున్నాడు అంటూ వ్యాఖ్యానించారు. స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు మండిపడ్డారు. వరంగల్, హనుమకొండలో కేసీఆర్ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతూ.. 'ఇక్కడ ఒక మనిషికి టికెట్ ఇచ్చాం. ఉప ముఖ్యమంత్రి పదవి ఇచ్చాం. ఇప్పుడు ఎందుకు పార్టీ మారిపోయిండు. ఎందుకోసం మారిండు పార్టీ ? కడియం శ్రీహరి చేసిన మోసానికి శాశ్వతంగా రాజకీయ జీవితాన్ని సమాధి చేసుకున్నడు. -మిగతా3లో



## నవాబులు, నిజాంలపై ఈగ కూడా వాలనీయరు

- రాహుల్‌పై మోదీ విసుర్లు
- అనేక హిందూ దేవాలయాలను ధ్వంసం చేసిన ఔరంగజేబ్‌ను కాంగ్రెస్ పార్టీ ఏనాడూ విమర్శించిన పాపాన పోలేదు
- ప్రజల భూములను రాజులు, పాలకులు లాక్కున్నారు
- దేశానికి స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యాన్ని తీసుకువచ్చి రాజ్యాంగాన్ని అమలు చేసిన కాంగ్రెస్ పార్టీనే వీటిని అడ్డుకుంది

-2లో

## ఒడిషాలో బీజేడీతో బీజేపీ లాలూచీ



- కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ
- ఇక్కడ బీజేపీ, బీజేడీలు పెండ్లి చేసుకున్నాయి
- ప్రజలను లూటీ చేయడంలో ఇరు పార్టీలు ఒక్కటయ్యాయి
- ఒడిషాలో కాంగ్రెస్ సర్కార్ కొలువుతీరే సమయం ఆసన్నమైంది

-2లో

# నవాబులు, నిజాంలపై ఈగ కూడా వాలనీయరు

**బెళగవి:** కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పార్టీ యువరాజు (రాహుల్) దేశాన్నేలిన రాజులు, మహారాజులను అగౌరవపరుస్తూ, నవాబులు, నిజాంలు, బాద్‌షాలపై అకృత్యాలపై మాత్రం నోరు మెదపరని విమర్శించారు. అనేక హిందూ దేవాలయాలను ధ్వంసం చేసిన ఔరంగజేబ్‌ను కాంగ్రెస్ పార్టీ ఏనాడూ విమర్శించిన పాపన పోలేదని అన్నారు. కర్ణాటకలోని బెళగవిలో ఆదివారం నాడు జరిగిన ఎన్నికల ర్యాలీలో మోదీ మాట్లాడుతూ, ఇండియానేలిన రాజులు అకృత్యాలు చేసి పేద ప్రజల ఆస్తులు కొల్లగొట్టారని కాంగ్రెస్ షెహజాదా (రాహుల్) చెబుతుంటారని, సుపరిపాలన, దేశభక్తికి ప్రతీకలైన ఛత్రపతి శివాజీ మహరాజ్, రాణి చిన్నమ్మ వంటి గొప్ప యోధులను విమర్శిస్తుంటారని అన్నారు. మనమంతా గర్వించే మైసూరు రాజకుటుంబం సేవలు షెహజాదాకు తెలియవా? అని ప్రధాని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ ఇటీవల కర్ణాటకలో జరిగిన ర్యాలీలో ప్రజల భూములను రాజులు, పాలకులు లాక్కున్నారని, దేశానికి స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యాన్ని తీసుకువచ్చి రాజ్యాంగాన్ని అమలు చేసిన కాంగ్రెస్ పార్టీనే వీటిని అడ్డుకుందని చెప్పారు. ఆయన వ్యాఖ్యలపై మోదీ బెళగవి ప్రసంగంలో తూర్పారబడుతూ, కేవలం ఓటు బ్యాంకు, బుజ్జగింపు రాజకీయాల కోసం కాంగ్రెస్ షెహజాదా ఈ వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. వేలాది హిందూ దేవాలయాన్ని ధ్వంసం చేసిన ఔరంగజేబ్ కాంగ్రెస్ పార్టీకి గుర్తుకు రాదని ఎద్దేవా చేశారు. మన పర్యాటక స్థలాలను ధ్వంసం చేసి, సంపదను దోచుకుని, ప్రజలను, గోవులను చంపిన వారిపై గొంతు పెగలదని అన్నారు. బనారస్ హిందూ యూనివర్శిటీకి ఏర్పాటు చేసేందుకు బెనారస్ రాజు సాయం



చేశారని, బీఆర్ అంబేద్కర్‌లోని ప్రతిభను బరోడా మహారాజు గుర్తించారని ప్రధాని వివరించారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే శాంతి భద్రతలు క్షీణించడం మొదలైందని విమర్శించారు. ఈవీఎంల ట్యాంపరింగ్‌లపై అబద్ధాలు చెప్పిన కాంగ్రెస్ పార్టీకి ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చెంపపెట్టు అని అభివర్ణించారు. దేశ ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేసేందుకు ప్రయత్నించిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

**రెండు దశల్లో బీజేపీదే ఆధిక్యం..**

**విద్వేష రాజకీయాలకు ప్రజలు బుద్ధి చెబుతారన్న మోదీ**

ముంబయి: లోక్ సభ ఎన్నికల్లో భాగంగా రెండు దశల్లో జరిగిన ఎన్నికల్లో ప్రజలు బీజేపీకి ఏకపక్ష తీర్పు ఇచ్చారని ప్రధాని మోదీ ధీమా వ్యక్తం చేశారు. మహారాష్ట్రలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో విద్వేష పూరిత ప్రసంగాలు చేసే ప్రతిపక్ష నాయకులకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ సందర్భంగా ఇండియా కూటమిపై మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. పొరపాటున ఇండియా కూటమి అధికారంలోకి వస్తే అయిదేళ్లలో అయిదుగురు ప్రధానులు ఉండేలా ప్రణాళికలు వేస్తున్నారని ఆరోపించారు. మహారాష్ట్రలో నకిలీ శివసేన ప్రస్తుతం కాంగ్రెస్ పక్షాన నిలిచిందని.. శివసేన వ్యవస్థాపకుడు బాల్ ఠాక్రే బతికుంటే ఇదంతా చూసి బాధపడేవారని అన్నారు.


"ఈ ఎన్నికల్లో విపక్ష కూటమికి మూడంకెల సీట్లు కూడా రావు. ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే పరిస్థితి కూడా లేదు. ఛాన్స్ వస్తే ఐదేళ్లలో ఏడాదికి ఒకరు ప్రధానిగా ఉండాలనే ఆలోచన చేస్తోంది. కర్ణాటకలో కాంగ్రెస్(%జశీఅస్త్రతీవంం%) రెండున్నరేళ్ల తర్వాత సీఎంను మార్చే ప్లాన్ చేస్తోంది. కర్ణాటక మోడల్ రిజర్వేషన్లు దేశవ్యాప్తంగా అమలుచేయాలని భావిస్తోంది. ఓటు బ్యాంకు, బుజ్జగింపు రాజకీయాల కోసమే ఆ పార్టీ పరితపిస్తుంది.వారసత్వ పన్ను, సంపద తిరిగి పంపిణీ చేయాలని చెబుతూ ప్రజల సొమ్ము మింగేసే ఆలోచనలో ఆ పార్టీ నేతలు ఉన్నారు. ఇప్పటివరకు జరిగిన రెండు దశల పోలింగ్‌లో ఎన్డీఏ ముందంజలో ఉంది.

కొల్హాపూర్‌ను ఫుట్‌బాల్ హబ్‌గా పిలుస్తారు. ప్రస్తుతం ఎన్డీయే '2-0'తో మెజారిటీతో ఉంది. దేశ వ్యతిరేక విధానాలు, విద్వేష రాజకీయాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ కూటమి రెండుసార్లు సెల్ఫ్ గోల్స్ వేసుకుంది. మూడో విడతలోనూ ప్రతిపక్షాలకు గుణపాఠం చెప్పేలా ఓటర్లు మూడో గోల్ వేస్తారు. కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో ఆర్టికల్ 370ని తిరిగి తెస్తామని, సీఏఏను రద్దు చేస్తామని హామీ ఇచ్చింది. మోదీ నిర్ణయాలను ఎవరైనా మార్చగలరా, అలా చేస్తే, పరిణామాలు ఏంటో వారికి తెలియదా. ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే కాంగ్రెస్ పార్టీకి మిగతా విడతల్లోనూ ఓటుతో బుద్ధి చెప్పాలి" అని మోదీ పేర్కొన్నారు.

# ఒక్కో నియోజకవర్గానికి ఇద్దరు ఎంపీలు

ఏదైనా నియోజకవర్గానికి ఎంపీ అయినా, ఎమ్మెల్యే అయినా ఒక్కరే ఉంటారు. ఆ నియోజకవర్గం మొత్తానికి ఆ ఒక్కరే ప్రాతినిధ్యం వహిస్తారు. కానీ ఒక్క నియోజక వర్గానికి ఒకేసారి ఇద్దరు, ముగ్గురు ఎంపీలు ఉన్న విషయం మీకు తెలుసా? మన దేశానికి స్వాతం?త్ర్యం వచ్చిన మొదట్లో ఎన్నికల ప్రక్రియ, రాజకీయ పరిస్థితులు చాలా సంక్లిష్టంగా ఉండేవి. సామాజిక వర్గాల వారీ పరిస్థితులపై తీవ్ర చర్చ కొనసాగేది. ఎస్సీ, ఎస్టీలు ఎక్కువగా ఉన్న నియోజకవర్గాలను వారికే రిజర్వ్ చేయాలన్న డిమాండ్లు వచ్చాయి.

అయితే అప్పటికే రాజకీయాల్లో ముందంజలో ఉన్న అగ్రవర్ణాలు మొదట్లో దీనికి ఒప్పుకోలేదు. దీంతో అలాంటి నియోజకవర్గాల్లో ఒక జనరల్ ఎంపీ, ఒక రిజర్వేషన్ ఎంపీ.. కలిపి ఇద్దరు ఎంపీలు ఉండేలా ఏర్పాటు చేశారు. కొన్ని నియోజకవర్గాల్లో ఇలా ముగ్గురు ఎంపీలూ ఉండే పరిస్థితి ఏర్పడింది. స్వాతంత్ర్యం తర్వాత జరిగిన తొలి రెండు సాధారణ ఎన్నికల్లో ఇది కొనసాగింది.



**తొలి ఎన్నికల్లో 86 చోట్ల..**

1951-52లో స్వాతంత్ర్య భారత మొట్టమొదటి సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. అప్పట్లో మొత్తం 400 లోక్‌సభ నియోజకవర్గాలు ఉండేవి. అందులో 314 చోట్ల ఒకే ఎంపీ ఉండగా, 86 చోట్ల ఇద్దరు చొప్పున ఎంపీలు (ఒకరు జనరల్ కేటగిరీ, మరొకరు రిజర్వేషన్ కేటగిరీ) ఉండేవారు. పశ్చిమ బెంగాల్ లోని నార్త్ బెంగాల్ నియోజకవర్గానికి ముగ్గురు ఎంపీలుగా ఉన్నారు.

**రెండో ఎన్నికల్లో 57 చోట్ల..**

1957లో జరిగిన రెండో సార్వత్రిక ఎన్నికల నాటికి దేశంలో లోక్‌సభ నియోజకవర్గాల సంఖ్య 494కు పెరిగింది. అప్పుడు 57 నియోజకవర్గాలకు ఇద్దరు చొప్పున ఎంపీలు ఉన్నారు. ఇందులో అత్యధికంగా ఉత్తరప్రదేశ్‌లో 18 లోక్ సభ స్థానాలు ఉండగా.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనూ 8 సీట్లు ఇద్దరు ఎంపీలతో ఉండేవి.

**పూర్తిస్థాయి రిజర్వేషన్ విధానంతో..**

1961 సార్వత్రిక ఎన్నికల నాటికి పూర్తిస్థాయి రిజర్వేషన్ విధానం అమల్లోకి తెచ్చారు. ఎస్సీ, ఎస్టీల సంఖ్య ఎక్కువగా ఉన్న నియోజకవర్గాలకు రొటేషన్ పద్ధతిలో రిజర్వేషన్లను వర్తింపజేస్తూ వస్తున్నారు.

# ప్రజలను భయపెట్టి గెలిచేందుకు మమత ప్రయత్నం

**న్యూఢిల్లీ :** పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ ప్రభుత్వంపై భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆదివారం నిప్పులు చెరిగారు. తృణమూల్ కాంగ్రెస్ పార్టీలో సందేశ్‌కలీ లోని షేక్ షాజహాన్ తరహా సంఘ విద్రోహ శక్తులు ఉన్నారని ఆయన విమర్శించారు. వారి వల్ల మహిళలకు బెదిరింపులు ఎదురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సందేశ్‌కలీ లోని మహిళలు, వారి భూములను రక్షించేందుకు వెళ్లిన దర్యాప్తు సంస్థల సిబ్బందిపై దారుణంగా దాడులు చేశారని ఈ సందర్భంగా జేపీ నడ్డా గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో నేషనల్ సెక్యూరిటీ గార్డ్స్‌లో స్థానికులకు రక్షణ కల్పిస్తున్నామన్నారు. రాష్ట్రంలో మమతా బెనర్జీ ప్రభుత్వం చట్టబద్ధ పాలన సాగించడం లేదని అర్థమవుతుందని పేర్కొన్నారు. మమతా బెనర్జీ బలహీన ప్రభుత్వాన్నికి, అటవిక పాలనకు సందేశ్‌కలీ



సంఘటన ఓ ఉదాహరణ అని జేపీ నడ్డా వివరించారు. అయితే సందేశ్‌కలీలో నిర్వహించిన తనిఖీల్లో 3 విదేశీ రివాల్వర్లు, పోలీసులు వినియోగించే రివాల్వర్‌తోపాటు విదేశీ పిస్టల్, తుపాకులు, బుల్లెట్లతోపాటు క్యాటరిడ్జ్‌లు దొరికాయని వివరించారు. రవీంద్రనాథ్ ఠాగూర్ సంగీతం వినిపించే ఈ బెంగాల్ గడ్డ మీద బాంబులు, తుపాకుల శబ్దాలు వినిపిస్తున్నాయని చెప్పారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్, రవీంద్రనాథ్ ఠాగూర్, స్వామి వివేకానంద, అరబిందో వంటి ప్రముఖులు పట్టిన గడ్డ బెంగాల్ అని ఆయన తెలిపారు. అలాంటి గడ్డ మీద నివసించే ప్రజలను భయపెట్టి, బెదిరించి ఈ ఎన్నికల్లో గెలిచేందుకు మమతా బెనర్జీ ప్రయత్నిస్తుందని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో గెలుపు కోసం ఎటువంటి వ్యూహాలు అమలు చేసినా... ప్రజల మాత్రం సరైన రీతిలో బుద్ధి చెబుతారన్నారు. అయితే ఈ ఎన్నికల్లో బెంగాల్‌లో 35 లోక్‌సభ స్థానాల్లో తమ పార్టీ విజయకేతనం ఎగురవేస్తుందన్నారు.

## రూ. 600 కోట్ల డ్రగ్స్ పట్టివేత..

## 14 మంది అరెస్ట్



గుజరాత్‌లోని అరేబియా సముద్ర తీరంలో భారీస్థాయి మాదకద్రవ్యాల రాకెట్‌ను నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సీబీ) ఛేదించింది. భారత్‌లోకి అక్రమంగా మాదకద్రవ్యాలు చేరవేయాలనుకున్న పాకిస్థానీయుల కుట్రను భగ్నం చేసింది. ఎన్‌సీబీ, గుజరాత్ యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ (ఏటీఎస్), ఇండియన్ కోస్ట్‌గార్డ్ శనివారం రాత్రి సంయుక్తంగా చేపట్టిన ఆపరేషన్‌లో రూ.600 కోట్ల విలువైన 86 కిలోల మాదకద్రవ్యాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పోరుబందర్ సమీప తీరంలోని నౌక నుంచి వాటిని సీజ్ చేసి, పాకిస్థాన్‌కు చెందిన 14 మందిని అదుపులోకి తీసుకున్నారు. ఆపరేషన్‌లో భాగంగా పాక్ నౌకని నిలువరించేందుకు కోస్ట్‌గార్డ్ నౌకలు, విమానాలను మోహరించింది. ఈ ఆపరేషన్‌లో పాల్గొన్న కీలక నౌకల్లో కోస్ట్ గార్డ్ షిప్ రాజ్‌రతన్‌లో ఎన్సీబీ,ఏటీఎస్ అధికారులు దాడులు చేశారు.

## కాంగ్రెస్ మేనిఫెస్టోలోని వాస్తవ అంశాలపై ప్రధాని చర్చించాలి


ప్రధాని నరేంద్ర మోదీ కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందుపరిచిన వాస్తవ అంశాలపై చర్చించాలని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి పీ చిదంబరం పేర్కొన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోను తన ప్రసంగ పాఠాలను రాసే వారు రూపొందించారనే భ్రమలో ప్రధాని మోదీ ఉన్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలోని అంశాలను మాత్రమే మోదీ చర్చించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఓవర్సీస్ చీఫ్ శ్యాం పిట్రోడా ప్రతిపాదించిన వారసత్వ పన్ను వ్యాఖ్యలు, సంపద పున:పంపిణీ అంశాలను ప్రధాని మోదీ పదేపదే ప్రస్తావిస్తూ కాంగ్రెస్ పార్టీని ఇరుకునపెడతున్న నేపథ్యంలో చిదంబరం ఈ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో లేని అంశాలను ప్రధాని మోదీ ప్రస్తావించడం సరైంది కాదని చిదంబరం ఆక్షేపించారు. మరోవైపు వారసత్వ



పన్నుకు సంబంధించి శ్యాం పిట్రోడా చేసిన వ్యాఖ్యలతో కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేదని ఆ పార్టీ నేతలు ఇప్పటికే స్పష్టం చేశారు. తమ మేనిఫెస్టోపై మోదీ అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

## రిజర్వేషన్లపై ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ సంచలన వ్యాఖ్యలు..

**హైదరాబాద్:** రిజర్వేషన్లపై అధికార ఎన్డీఏ, ప్రతిపక్ష ఇండియా కూటమి మధ్య రోజు రోజుకీ మాటల యుద్ధం జరుగుతున్న వేళ ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ ఈ అంశంపై తమ వైఖరిని స్పష్టం చేశారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ అధినేత మోహన్ భగవత్ ఆదివారం హైదరాబాద్‌లోని ఓ విద్యా సంస్థలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ.. కొన్ని వర్గాలకు రిజర్వేషన్లు కల్పించడాన్ని సంఘ్ పరివార్ ఎప్పుడూ వ్యతిరేకించలేదని స్పష్టం చేశారు. రిజర్వేషన్లు అవసరమైతే వాటిని పొడిగించాలని సంఘ్ భావిస్తోందన్నారు. "ఆర్‌ఎస్‌ఎస్ రిజర్వేషన్‌లకు వ్యతిరేకమని, దీని గురించి బయట మాట్లాడలేమని ఓ వీడియో ద్వారా ప్రచారం చేస్తున్నారు.



అది పూర్తిగా అబద్ధం. రాజ్యాంగం ప్రకారం అన్ని రిజర్వేషన్‌లకు సంఘ్ మొదటి నుంచి మద్దతు ఇస్తోంది. మాపై కొందరు కావాలనే బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారు. రాజ్యాంగం ప్రకారం అమల్లో ఉన్న రిజర్వేషన్లకు తామెన్నడూ వ్యతిరేకంగా మాట్లాడలేదు" అని మోహన్ చెప్పారు. సమాజంలో వివక్ష ఉన్నంత కాలం రిజర్వేషన్లు కొనసాగించాలని ఆయన 2023లో నాగ్‌పూర్‌లో వ్యాఖ్యానించారు. సమాజంలో వివక్ష బయటకి కనిపించకపోయినా వేళ్లూనుకుందని అన్నారు.

## ఒడిషాలో బీజేడీతో బీజేపీ లాలూచీ

ఒడిషాలో బీజేడీ, బీజేపీలు కుమ్మక్కయ్యాయని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. కేంద్రపారాలో ఆదివారం జరిగిన బహిరంగ సభలో రాహుల్ మాట్లాడుతూ బీజేపీ, బీజేడీ లక్ష్యంగా తీవ్ర విమర్శలు గుప్పించారు. ఇక్కడ బీజేపీ, బీజేడీలు పెండ్లి చేసుకున్నాయని ప్రజలను లూటీ




చేయడంలో ఇరు పార్టీలు ఒక్కటయ్యాయని ఆరోపించారు. ఢిల్లీ అంకుల్, నవీన్ బాబు ఒప్పందం చేసుకున్నారని అదానీకి రాష్ట్రాన్ని కట్టబెట్టారని అన్నారు. వీరంతా కలిసి రాష్ట్ర ప్రజలకు పాన్ అందించారని చెప్పారు. పాన్ అంటే పాండియన్, అమిత్ షా, నరేంద్ర మోదీ, నవీన్ పట్నాయక్ అని రాహుల్ వివరించారు. వీరంతా మీ మొత్తం సంపదను మూకుమ్మడిగా చోరీ చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పుడు ఒడిషాలో కాంగ్రెస్ సర్కార్ కొలువుతీరే సమయం ఆసన్నమైందని అన్నారు. మోదీ దేశంలో అత్యంత సంపన్నులైన 22 మంది కోసం పనిచేస్తుంటే అదే తరహాలో కొద్ది మంది మేలు కోసం సీఎం నవీన్ పట్నాయక్ పనిచేస్తున్నారని మండిపడ్డారు. ఇక్కడ మైనింగ్ స్కామ్ జరిగిందని, రైతుల భూములు లాక్కుంటున్నారని కేంద్రంలో తమ ప్రభుత్వం ఏర్పాటు కాగానే ఈ పార్టీలు లూటీ చేసిన మీ సొమ్మును తిరిగి మీకు అందిస్తామని రాహుల్ హామీ ఇచ్చారు.

## కేంద్రంలో తదుపరి ప్రభుత్వ ఏర్పాటులో

## ఆప్ కీలక పాత్ర : పంజాబ్ సీఎం

దేశంలో లోక్‌సభ ఎన్నికలకు రెండు దశల పోలింగ్ అనంతరం 190 స్థానాలకు పోలింగ్ ముగియగా వీటిలో విపక్ష ఇండియా కూటమి 120 నుంచి 125 స్థానాలను గెలుచుకుంటుందని పంజాబ్ సీఎం భగవంత్ మాన్ విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఏర్పాటులో ఆప్ కీలక



పాత్ర పోషిస్తుందని, ఆప్ లేకుండా తదుపరి కేంద్ర ప్రభుత్వం కొలువు తీరడం సాధ్యం కాదని, భవిష్యత్‌ను తమ పార్టీ నిర్దేశిస్తుందని మాన్ పేర్కొన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు, విద్య, వైద్యం మౌలిక వసతుల ఏర్పాటులో ఆప్ చొరవ చూపుతుందని చెప్పారు. దేశాన్ని అన్ని రంగాల్లో నెంబర్ వన్‌గా నిలిపేలా తాము దిశానిర్దేశం చేస్తామని తెలిపారు. పంజాబ్ అగ్రభాగాన నిలిచిన రోజున దేశం కూడా అభివృద్ధిలో పురోగమిస్తుందని అన్నారు. పంజాబ్‌లోని అన్ని స్థానాల్లోనూ ఆప్ అభ్యర్థులు విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. పంజాబ్‌లో కమలం వికసించే ప్రసక్తి లేదని మాన్ పేర్కొన్నారు.

## వందే మెట్రో రైల్ వచ్చేస్తోంది!



భారతీయ రైల్వే ప్రతిష్టాత్మకంగా వందే భారత్ రైళ్లను తీసుకువచ్చింది. దేశవ్యాప్తంగా వివిధ మార్గాల్లో సెమీ హైస్పీడ్ రైళ్లు పరుగులు తీస్తున్నాయి. తాజాగా వందే భారత్ మెట్రో రైలును సైతం ప్రారంభించేందుకు రైల్వేశాఖ యోచిస్తున్నది. ఇంట్రా సిటీ రవాణాలో విప్లవాత్మకంగా మార్పులు తీసుకురావాలనే లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రాజెక్టు సీనియర్ అధికారి తెలిపారు. వందే మెట్రో కోసం అన్ని సన్నాహాలు కొనసాగుతున్నాయని.. ఈ ఏడాది జూలైలో ట్రయల్ రన్ నిర్వహించబోతున్నట్లు అధికారి పేర్కొన్నారు. తద్వారా ప్రజలకు వేగవంతమైన సేవలు ప్రయాణికులకు అందించవచ్చని అధికారులు పేర్కొన్నారు. రైలు క్షణాల్లోనే అధిక వేగాన్ని అందుకోవడం, తక్కువ సమయంలో ఎక్కువ స్టాప్‌లను కవర్‌చేసేలా అత్యాధునిక టెక్నాలజీతో రైళ్లను తీసుకురాబోతున్నట్లుగా అధికార వర్గాలు పేర్కొన్నాయి. ఈ ఏడాది వందే మెట్రోను ప్రారంభించాలని అధికారులు లక్ష్యంగా నిర్దేశించారు. రెండునెలల్లో ట్రయల్ రన్ ప్రారంభం కానున్నది. అయితే, ఏ మార్గంలో ట్రయల్ రన్ నిర్వహించనున్నారనేది తెలియరాలేదు. మెట్రోలో ఆటోమేటిక్ డోర్లు, కంఫర్ట్ కోటియన్‌తో పాటు ప్రస్తుతం నడుస్తున్న మెట్రో రైళ్లలో అందుబాటులో లేని అనేక ఫీచర్లు ఇందులో ఉంటాయని అధికారులు తెలిపారు. త్వరలోనే ఫీచర్స్‌తో పాటు ఫొటోలను విడుదల చేయనున్నట్లు పేర్కొన్నారు. వందే మెట్రో ఓ విలక్షణమైన కోచ్ కాన్ఫిగరేషన్‌ను ఉంటుందని.. ప్రతి యూనిట్‌లో నాలుగు కోచ్‌లు ఉంటాయి. కనీసం 12 మెట్రో కోచ్‌లతో రైలును ప్రవేశపెట్టనున్నారు. డిమాండ్ ఆధారంగా 16 కోచ్‌లకు విస్తరించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఏ రూట్‌లో వందే మెట్రోను నడిపించే విషయంపై సైతం కసరత్తు జరుగుతోందని అధికార వర్గాలు వివరించాయి.

## రిజర్వేషన్లపై దుష్ప్రచారం చేస్తున్నారు

## రాహుల్ వ్యాఖ్యలపై అమిత్ షా ఫైర్

బీజేపీ మూడోసారి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను తొలగిస్తారని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలను కేంద్ర హోంమంత్రి అమిత్ షా తోసిపుచ్చారు. ప్రజలను తప్పుదారి పట్టించేందుకే రాహుల్ గాంధీ ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే




అధికారంలో ఉన్నంతవరకూ ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లపై పునరాలోచన ఉండదని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ తమపై దుష్ప్రచారం సాగిస్తూ ప్రజలను తప్పుదారి పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. తాము పదేండ్లుగా పూర్తి మెజారిటీతో అధికారంలో ఉన్నామని రిజర్వేషన్లకు స్వస్తి పలకాలని అనుకుంటే ఈపాటికే అలాంటి నిర్ణయం తీసుకునేవారమని అమిత్ షా పేర్కొన్నారు. రిజర్వేషన్లను రద్దు చేసే ఆలోచన తమకు లేనేలేదని తేల్చిచెప్పారు. రాహుల్ అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని అన్నారు. బీజేపీ అధికారంలో ఉన్నంతవరకూ రిజర్వేషన్లను తొలగించే అధికారం, దమ్ము ఎవరికీ లేదని ప్రధాని నరేంద్ర మోదీ ఇప్పటికే బీసీలు, దళితులు, ఆదివాసీ సోదరులకు భరోసా ఇచ్చారని ఆయన గుర్తుచేశారు.

# రేవంత్ నీకు దమ్ము ధైర్యం ఉంటే..
# హామీలన్నీ అమలు చేయి

-మొదటి పేజి తరువాయి

గ్రాఫ్ బాగా పెరిగిందని.. ఇది తెలిసే కాంగ్రెస్ పార్టీ అబద్దపు ప్రచారానికి తెర తీసిందని ఆరోపించారు. కాంగ్రెస్ ఎజెండాలో తాము పడదలుచుకోలేదన్నారు. ప్రజా సంఘాల నేతలను తాము అరెస్ట్ చేయలేదని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి పేగులు మెడలో వేసుకుంటాడని చెప్పారు. కండ్లను తీసి బాల్ ఆడుకుంటారన్నారు. రేవంత్‌రెడ్డికి ముఖ్యమంత్రి అయ్యాననే భావనే లేదని... ఆయన ఏదైనా మాట్లాడగలడని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

రాహుల్ గాంధీ ఎక్కడ జోడో యాత్ర చేస్తే.. అక్కడ కాంగ్రెస్‌కు ఎంతో మంది నాయకులు రాజీనామా చేసి వెళ్లిపోయారని వ్యంగ్యంగా అన్నారు. ప్రధాని మోదీని విమర్శించేందుకు ఏ విధమైన అంశాలు కాంగ్రెస్ పార్టీకి దొరకడం లేదని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమం విషయంలో కాంగ్రెస్, బీజేపీతో పోలిస్తే నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని చెప్పారు. బీజేపీపై కాంగ్రెస్ పార్టీ ఎంతటి తప్పుడు ఆరోపణలు చేసినా.. ప్రజలు మాత్రం వాటిని విశ్వసించడం లేదన్నారు. బీజేపీపై ఒక్కరు కూడా అవినీతి ఆరోపణ చేయలేదంటే.. మోదీ పాలన ఎలా కొనసాగుతుందో అర్థం చేసుకోవచ్చునని చెప్పారు. ఏ రంగంలో అయినా.. మోదీ పాలనను తప్పు పట్టే అవకాశం లేకుండా అభివృద్ధి చేశారని వివరించారు. రేవంత్‌కు కల వచ్చిందో.. రాహుల్‌కు కల వచ్చిందో.. మా ఎజెండాను వారే చెబుతున్నారని ఎద్దేవా చేశారు. బీజేపీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తారని కాంగ్రెస్ పార్టీ గోబెల్స్ ప్రచారం చేస్తోందని మండిపడ్డారు.



మీరు చేస్తున్న తప్పుడు ప్రచారానికి సంబంధించి ఒక్క సాక్షాన్ని అయినా చూపించాలని రేవంత్ రెడ్డిని ఆయన డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లను నీరు గార్చింది, మతపరమైన రిజర్వేషన్లను అమలు చేస్తూ బీసీలకు విద్య, వైద్యాన్ని అందకుండా చేస్తోంది కాంగ్రెస్ పార్టీనేని తెలిపారు. కేంద్రంలో బీజేపీ మూడోసారి అధికారంలోకి వస్తుందనే భయంలో కాంగ్రెస్ కల్లిబొల్లి మాటలు చెబుతోందన్నారు. కాంగ్రెస్ పార్టీ బట్ట కాల్చి మీద వేసే ప్రయత్నం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిద్దిపేటలో అమిత్ షా చేసిన ఉపన్యాసాన్ని కాంగ్రెస్ మార్ఫింగ్ చేసిందని ఆరోపించారు. ఆ పార్టీ పరిస్థితి ఎంత దిగజారిందో దీని ద్వారా అర్థమవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ తొండి ఆట ఆడుతోందన్నారు. అన్ని కులాలకు రిజర్వేషన్లు కల్పించడమే కాంగ్రెస్ పార్టీ ఎజెండా అని సీఎం రేవంత్ అంటున్నారు. కానీ రాష్ట్రంలో బీసీలకు మాత్రం అన్యాయమే జరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

వారికి సైతం రిజర్వేషన్లు అందాలంటే అది బీజేపీ వల్లే సాధ్యమని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారంలో రేవంత్‌కు ఏం చెప్పాలో కూడా అర్థం కాని పరిస్థితి నెలకొందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని చెప్పలేడన్నారు. అలాగే తమ ప్రధాని అభ్యర్థి ఎవరో కూడా చెప్పలేని స్థితిలో ఆయన ఉన్నాడని చెప్పారు. ఇక రాహుల్ సమర్థ నాయకుడని కూడా చెప్పలేని పరిస్థితి రేవంత్ రెడ్డిదన్నారు. అదే విధంగా సోనియాగాంధీ ఇటలీలో కాదు.. భారత్‌లో పుట్టిందని కూడా చెప్పలేడన్నారు. ఆరు గ్యారెంటీలు అమలు చేస్తున్నామని చెప్పి కూడా ఓట్లడగ లేని పరిస్థితిలో రేవంత్ ఉన్నాడన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి ఎక్కడా స్పందనలేదన్నారు. ఆ పార్టీపై అందరూ నిరాశ, నిస్పృహలో ఉన్నారని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో తొందరపడి ఆ పార్టీకి ఓటు వేశామా? అని ప్రజలు ఆలోచన సైతం చేస్తున్నారన్నారు. బీజేపీ అంటే.. ఒక వ్యక్తి కోసమో.. ఒక కుటుంబం కోసమే పని చేసే పార్టీ కాదని స్పష్టం చేశారు. అమిత్ షా వ్యాఖ్యలను మార్ఫింగ్ చేయడంపై కేసు పెట్టాం, ఎన్నికల కమిషన్‌కు కూడా ఫిర్యాదు చేశామని గుర్తు చేశారు. ఇది ఆషామాషీ కేసు కాదన్నారు. ఆర్ఎస్ఎస్ చీఫ్ భగవత్.. రిజర్వేషన్లు సమర్థవంతంగా అమలు జరగాలన్నారు. అలాగే అన్ని వర్గాలకు న్యాయం జరగాలని ఆయన ఆకాంక్షించారని చెప్పారు. దీన్ని పటిష్టంగా అమలుచేయాలన్నదే మోహన్ భగవత్ సంకల్పమని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

## రేవంత్ సమర్ధతకు పరీక్ష!

-మొదటి పేజి తరువాయి



చేస్తామని ప్రకటించింది. ఆ ప్రకారం 35.31 లక్షల మంది రైతులకు సంబంధించిన రూ.16,144 కోట్ల రుణాలను మాఫీ చేసింది. రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కేసీఆర్ ప్రభుత్వం 2014 ఏప్రిల్ 1 నుంచి 2018 డిసెంబర్ 11 వరకు ఉన్న రూ.లక్ష లోపు రుణాలను మాఫీ చేస్తామని ప్రకటించింది. అసెంబ్లీ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చేనాటికి 23 లక్షల మందికి సంబంధించిన రూ.13 వేల కోట్లను మాఫీ చేసింది. మాఫీ చేయాల్సిన రైతుల రుణం రూ. 32 వేల కోట్ల వరకు ఉంటుందని గతంలో రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

### కార్పోరేషన్ ఏర్పాటు

కార్పొరేషన్ ఏర్పాటు ద్వారా రుణమాఫీ చేయాలని భావిస్తే, బడ్జెట్‌తో సంబంధం లేకుండానే నిధులు కేటాయించాల్సిన అవసరం ఉంటుందని నిపుణులు చెప్తున్నారు. బ్యాంకుల రుణాలను కార్పొరేషన్‌కు బదలాయిస్తే ప్రతి నెలా కచ్చితంగా బ్యాంకులకు చెల్లించాల్సి ఉంటుంది. కార్పొరేషన్‌కు రుణాలను బదిలీ చేసేందుకు బ్యాంకులు అంగీకరించాలి. సదరు కార్పొరేషన్‌కు రెగ్యులర్‌గా వచ్చే ఆదాయ మార్గాలను బ్యాంకులకు చూపించాల్సి ఉంటుంది. దీంతోపాటు బ్యాంకులకు ప్రభుత్వం నమ్మకం కల్పించాలి. బాండ్స్ రూపంలో గానీ, ఇతర మార్గాల్లో గానీ బ్యాంకులకు ప్రభుత్వం ష్యూరిటీ ఇవ్వాల్సి ఉంటుందని అధికారులు చెబుతున్నారు. దీంతో..ఇప్పుడు రుణమాఫీ అమలు వ్యవహారం సీఎం రేవంత్ కు ప్రతిష్ఠాత్మకంగా మారుతోంది.

# గ్రేటర్‌లో ఏపీ ఎన్నికల హీట్!

**నియోజకవర్గాల వారీగా ఆత్మీయ సమ్మేళనాలు**

**ఫంక్షన్ హాల్స్, కన్వెన్షన్ సెంటర్లలో నిర్వహణ**

**అభ్యర్థుల తరఫున రంగంలోకి ప్రత్యేక టీమ్‌లు**

**చార్జీలు చెల్లిస్తాం ఓటేసేందుకు రావాలని వేడుకోలు**

**తమను గెలిపించాలని అభ్యర్థుల విజ్ఞప్తులు**

**హైదరాబాద్ సిటీ:** గ్రేటర్ హైదరాబాద్ ఎంపీ ఎన్నికల కంటే ఆంధ్రప్రదేశ్ ఎన్నికల వేడి మహానగరంలో అధికంగా ఉంది. ఎవరి నోట విన్నా ఏపీ ఎన్నికల గురించే చర్చ..! ఏపీలో ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులు సైతం హైదరాబాద్‌లో ఉపాధి పొందుతున్న వారి ఓట్లపై గురిపెట్టారు. ఏపీలోని పలు నియోజకవర్గాల్లో గెలుపోటములను నిర్ణయించే ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. అభ్యర్థులు తమ తమ నియోజకవర్గ ఓటర్లతో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తున్నారు. వారిని కలుసుకొని యోగక్షేమాలు తెలుసుకోవడంతో పాటు అక్కడే పసందైన విందు భోజనాలు ఏర్పాటు చేస్తున్నారు. తమకు ఓటు వేయాలని వేడుకుంటున్నారు. దీనికోసం గ్రేటర్‌లో ప్రత్యేకంగా ఏపీకి చెందిన అభ్యర్థుల టీమ్‌లు రంగంలోకి దిగాయి.

### పసందుగా ఆత్మీయ సమావేశాలు

ఏపీలోని రాజానగరం నియోజకవర్గానికి చెందిన ఓటర్లకు గత ఆదివారం రాత్రి మియాపూర్‌లోని సత్యసాయి కన్వెన్షన్ సెంటర్‌లో ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి టీడీపీ, జనసేన పార్టీల నేతలు హాజరై కూటమికి ఓటు వేసి గెలిపించాలంటూ ఓటర్లను కోరారు. ఈ సమావేశంలో పెద్దఎత్తున యువత పాల్గొనడం జనసేన అభ్యర్థికి ఎనలేని ఉత్సాహాన్నిచ్చినట్టు తెలిసింది. సమావేశం అనంతరం ఆయన అందరికీ విందు ఏర్పాటు చేసినట్టు సమాచారం. అనంతపురం జిల్లాకు చెందిన వైసీపీ అభ్యర్థి కూడా నగరంలో నివాసముంటున్న తన నియోజకవర్గ ఓటర్లకు ప్రముఖ హోటల్‌లో ఆదివారం రాత్రి ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. రూ.4వేల విలువైన మద్యం ఫుల్‌బాటిల్ ను కూడా అందించినట్టు తెలిసింది. ఆదివారం నగరంలోని పలు హోటల్స్, కన్వెన్షన్ సెంటర్లు మొత్తం ఏపీ ఓటర్లతో కిటకిటలాడనున్నాయి. ఈ సందర్భంగా ఓటేసేందుకు వచ్చే ఓటర్లకు రాను, పోను బస్ చార్జీలు అందిస్తామని, అవసరమైతే వాహనాలు కూడా ఏర్పాటు చేస్తామని అభ్యర్థులు చెబుతున్నారు. తమను ఓటేసి గెలిపించాలని ప్రాధేయపడుతున్నారు.

### గెలుపోటములు నిర్ణయించే ఓట్లు..

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఏపీలోని వివిధ జిల్లాలకు చెందినవారు పెద్దఎత్తున ఉపాధి పొందుతున్నారు. వారిలో చాలావరకు తమ సొంతూర్లలోనే ఓట్లున్నాయి. సుమారు 10వేల నుంచి 60వేల ఓట్ల వరకు ఉన్నట్టు తెలిసింది. ఆ ఓట్లు కొన్ని నియోజకవర్గాల్లో గెలుపోటములను కూడా నిర్ణయిస్తాయి. అందుకే ఇక్కడ ఉపాధి పొందుతున్న ఏపీ ఓటర్లను గుర్తించి వారిని ఓటేసేందుకు తీసుకొచ్చే విధంగా అభ్యర్థులు చర్యలు తీసుకుంటున్నారు. ఇందుకు ప్రత్యేకటీమ్‌లు ఏర్పాటు చేసుకున్నారు. ఆయా టీమ్‌లు నగరంలో ఉంటున్న ఓటర్లను గుర్తించి వారి మొబైల్ నంబర్లు సేకరిస్తున్నారు. తర్వాత ఫోన్‌కాల్స్, వాట్సాప్ సందేశాల ద్వారా నగరంలోని కన్వెన్షన్ సెంటర్లు, ఫంక్షన్స్ హాల్స్, వివిధ హోటళ్లలో సమావేశాలు నిర్వహిస్తున్నట్టు సమాచారమిస్తున్నారు. లోకేషన్ షేర్‌చేయడంతోపాటు, క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసుకుని ఫలానా చోటుకి రావాలంటూ సూచిస్తున్నారు. వివిధ నియోజకవర్గాల వారీగా ఓటర్లతో వచ్చే ఆదివారం సమావేశాలు నిర్వహించడానికి ఇప్పటికే పలు ఫంక్షన్ హాల్స్, హోటల్స్‌ను బుకింగ్ చేసుకున్నట్టు తెలిసింది.

## ఫార్మా కంపెనీ అగ్నిప్రమాదంలో ఆరుగురి ప్రాణాలు కాపాడిన బాలుడికి సీఎం రేవంత్ రెడ్డి సన్మానం

**గత శుక్రవారం నాడు రంగారెడ్డి జిల్లాలోని ఓ ఫార్మా కంపెనీలో అగ్నిప్రమాదం**

**ప్రమాద సమయంలో కంపెనీలో 50 మంది కార్మికులు**

**కొందరు కిటికీల్లోంచి దూకి ప్రాణాలు కాపాడుకున్న వైనం**

**ధైర్యంగా భవనంపైకి ఎక్కి తాడు కట్టిన బాలుడు సాయిచరణ్**

**తాడు పట్టుకుని బయటికి వచ్చిన మిగిలిన కార్మికులు**



రంగారెడ్డి జిల్లా నందిగామలో గత శుక్రవారం నాడు ఓ ఫార్మా కంపెనీలో అగ్నిప్రమాదం సంభవించింది. ప్రమాదం జరిగిన సమయంలో 50 మంది కార్మికులు విధుల్లో ఉన్నారు. వారిలో చాలామంది కిటికీల్లోంచి దూకి ప్రాణాలు కాపాడుకున్నారు. కొందరు బయటికి రాలేక చిక్కుకుపోగా, ఓ బాలుడి సమయస్ఫూర్తి వారిని కాపాడింది. నందిగామకు చెందిన సాయిచరణ్ అనే బాలుడు ఎంతో సాహసోపేతంగా ఫార్మా కంపెనీ భవనంపైకి ఎక్కి తాడు కట్టడంతో, ఆ తాడును పట్టుకుని ఆరుగురు కార్మికులు సురక్షితంగా బయటికి రాగలిగారు. బాలుడు సాయిచరణ్ ను పోలీసులు, అగ్నిమాపకసిబ్బంది, ఇతరులు ఎంతగానో అభినందించారు. కాగా, సాయిచరణ్ సాహసానికి సంబంధించిన సమాచారం తెలంగాణకు సీఎంవోకు కూడా చేరింది. నేడు ఆ బాలుడ్ని తన కార్యాలయానికి పిలిపించిన రేవంత్ రెడ్డి ఘనంగా సన్మానించారు. బాలుడి తల్లిదండ్రులతోనూ రేవంత్ మాట్లాడారు. కార్మికులను కాపాడడంలో ప్రదర్శించిన తెగింపు వివరాలను రేవంత్ రెడ్డి బాలుడు సాయిచరణ్ ను అడిగి తెలుసుకున్నారు. బాలుడి ధైర్యసాహసాల పట్ల సీఎం ముగ్ధుడయ్యారు.

# ఈ సారి కేంద్రంలో వచ్చేది హంగే..

-మొదటి పేజి తరువాయి

సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం.. ఇంకో మూడునెలల్లో స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గానికి ఉప ఎన్నిక రాక తప్పదు. మన రాజయ్య ఎమ్మెల్యే కాక తప్పదు. మీరు రాసిపెట్టండి. నేను చెబుతున్న జరుగబోయేది సత్యం. ఖచ్చితంగా మూడునెలల్లో ఉప ఎన్నిక రాక తప్పదు. ఇదే రాజయ్య ఎమ్మెల్యే కాక తప్పదు. ద్రోహులకు చెప్పే గుణపాఠం అదే'నన్నారు.

### కేసీఆర్ జైళ్లకు భయపడితే తెలంగాణ వచ్చేదా?

'కాంగ్రెస్ గవర్నమెంట్ ఇన్ని హామీలు ఇచ్చారు.. అమలు చేస్తలేరని అని మన ప్రతినిధులు అసెంబ్లీలో అడిగారు. ముఖ్యమంత్రి ఏమంటున్నడు. కేసీఆర్ నీ గుడ్లుపీకి గోళీలు ఆడుకుంటా.. నీ పేగులు తీసి మెడలో వేసుకుంట.. ఆఖరికి నీ ముడ్డిమీది చెడ్డి కూడా గుంజుకుంట అంటున్నడు. నేను పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న.. నా నోట ఇలాంటి మాట నా నోటి నుంచి విన్నరా? కేసీఆర్ నిన్ను కొంచబోయి చర్లపల్లి జైలులో వేస్తా? జైళ్లకు తోకమట్టకు నేను భయపడుతనా? కేసీఆర్ జైళ్లకు భయపడితే తెలంగాణ వచ్చేదా? ఎన్ని దెబ్బలు తిన్నం. ఎన్ని నిరాహార దీక్షలు చేశాం. ఎన్ని రాజీనామాలు చేశాం. ఎన్నిసార్లు పదవులను ఎడమకాలి చెప్పులా విసిరేసినం. గట్ల భయపడితే తెలంగాణ వచ్చేదా?' అని ప్రశ్నించారు.

### తెలంగాణ పునర్నిర్మాణం మిగిలే ఉన్నది..

'బీఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులకు నా మనవి. తెలంగాణ ఉద్యమం అయిపోలేదు. ఇంకా తెలంగాణ పునర్నిర్మాణం మిగిలే ఉన్నది. ఇంకా చాలా అభివృద్ధి చేయాలి. అభివృద్ధి అంటే ఎట్ల ఉంటదో వరంగల్‌లో కట్టిన ఆసుపత్రే నిదర్శనం. ఆకాశమంత ఎత్తున ఇవాళ అందరికీ కనిపిస్తున్నది. అలాంటి ప్రతిభ ముందుకుపోవాలి. అలాంటి ప్రగతిలో తెలంగాణ రాష్ట్ర ముందుకు దూసుకుపోవాలంటే ఖచ్చితంగా బీఆర్ఎస్ పార్టీ గెలవాలి. మే పార్టీ 13 వరకు ఇదే ఉత్సాహం కొనసాగించాలి. చైతన్యం ఉన్న ఈ వరంగల్ గడ్డ మీద గులాబీ జెండా ఎగురవేయాలని ప్రతి ఒక్కరినీ కోరుతున్నా'నన్నారు.

### ఈ సారి కేంద్రంలో వచ్చేది హంగే.. 15 సీట్లు వస్తే బీఆర్ఎస్‌దే కీలకపాత్ర

బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు కీలక వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో హంగ్ రాబోతుందని.. అందులో బీఆర్ఎస్ పార్టీ కీలక పాత్ర పోషించబోతుందని కేసీఆర్ స్పష్టం చేశారు. వరంగల్, హన్మకొండలో ఆయన రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా కార్నర్ మీటింగ్‌లో మాట్లాడారు. 'ఈ రోజు ప్రచారం డంబాచారం. నరేంద్ర మోదీకి కూడా 200 సీట్లు దాటే పరిస్థితి లేదు. రోజూ పేపర్లలో వార్తలు వస్తున్నయ్. ఈ మోఖాలో ఇవాళా.. తెలంగాణలో పార్లమెంట్ సీట్లన్నీ మనమే గెలిస్తే పేగులు తెగేదాకా కొట్లాడే ఒకే ఒక పార్టీ బీఆర్ఎస్ పార్టీ. 14-15 ఎంపీలతో మనంపోతే.. కేంద్రంలోని హంగ్ పార్లమెంట్ వస్తే కీలకమైన పాత్ర పోషించే అవకాశం తెలంగాణకు ఈ రోజు ఉంది. మన గోదావరి కాపాడుకోవాలన్నా.. కృష్ణా నది కాపాడుకోవాలన్నా.. తెలంగాణకు రావాల్సిన నిధులు రాబట్టుకోవాలన్నా.. మన ప్రాజెక్టులకు జాతీయ హోదా రావాలన్నా.. నిరుద్యోగ సమస్య తీరాలన్నా.. మన బతుకులు బాగుపడాలన్నా.. ఖచ్చితంగా బీఆర్ఎస్ అభ్యర్థులు గెలవాలి. అదే క్షేమం' అన్నారు.

### మీరిచ్చే బలంతోనే కొట్లాడేది..

'రైతుబంధు పోయిందా? కరెంటు బంద్ అయ్యిందా? కోతలు వచ్చినయా? వడ్లు కొంటున్నరా? బోనస్ ఇస్తున్నారా? బోనస్ బోగస్ అయ్యిందా? ఇవన్నీ మోసాలు చేసిన తర్వాత గోదావరి ఎత్తుకుపోతా అనే బీజేపీకి గానీ.. వాగ్దానాలను భంగం చేసిన కాంగ్రెస్‌కు ఓటేస్తే ఏమైతది ? మేం అన్నీ మోసం చేసినా.. మళ్లీ మాకే ఓటేశారని అన్నీ పండవెడుతరు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచాలి. ఇవాళ తెలంగాణ ప్రజలు, కాంగ్రెస్‌కు పంచాయితీ పడ్డది. ప్రజల తరఫున పొట్లాడే పంచు ఎవరు? పోయిన ఎలక్షన్ల కిందపడగొట్టి.. మళ్లీ ఇప్పుడు పంచుకమ్మంటరు. నేనేనా? బీఆర్ఎస్సేనా? కొట్లాడుదామా? యుద్ధం చేద్దామా? గోదావరిని కాపాడుకుందామా? కృష్ణాను కాపాడుకుందామా? మళ్లీ బీఆర్ఎస్ గవర్నమెంట్‌లాగా రైతుబంధు ఇచ్చుకుందామా? కంటి నిండా కరెంటును తెచ్చుకుందామా? ఇది జరగాలంటే సుధీర్‌కుమార్ గెలవాలి. మీరు నాకిచ్చే బలంతోనే కదా? కొట్లాడేది' అన్నారు.

తెలంగాణ ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ విమర్శలు గుప్పించారు. ఈ ముఖ్యమంత్రికి తెలంగాణ చరిత్ర తెల్వదు, భూగోళం తెల్వదని ఎద్దేవా చేశారు. ఏరికోరి మొగణ్ణి తెచ్చుకుంటే ఎగిరెగిరి తన్నినట్టుగా ఈ ముఖ్యమంత్రి తెలంగాణ ప్రజలకు అన్యాయం చేస్తున్నడని విమర్శించారు. రాష్ట్రంలో కరెంటు సరఫరా సరిగా లేదని, సాగునీళ్లు లేక పంటలు ఎండిపోతున్నాయని, మంచి నీళ్లకు కూడా కరువొచ్చిందని మండిపడ్డారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా వరంగల్ రోడ్ షోలో కేసీఆర్ మాట్లాడారు.

'ఈ ముఖ్యమంత్రికి తెలంగాణ చరిత్ర తెల్వదు, భూగోళం తెల్వదు. మొన్న ఎక్కడనో మాట్లాడుతూ కృష్ణా నదిని నేనే కట్టిన అన్నడు. ఎవడన్నా నది కడుతడా ప్రపంచంలో. నదిని కట్టిన అంటే భయంకరంగా ట్రోలింగ్ చేసిన్రు సోషల్ మీడియాలో. ఎనకటికి ఒగామె ఏరికోరి మొగణ్ణి తెచ్చుకుంటే ఎగిరెగిరి తన్నిండట. మనం ఇయ్యాల వాళ్ల అడ్డగోలు హామీలకు మోసపోయి ఓట్లేస్తే కేవలం నాలుగైదు నెల్లకే ఆగమాగం చేసిన్రు. ఏం జబ్బొచ్చింది తెలంగాణకు..? కరెంటు ఎక్కడ పోయింది..? సాగునీళ్లు ఎక్కడ పోయినయ్..? పంటలు ఎందుకు ఎండుతున్నయ్..? మంచి నీళ్లకు కరువెందుకు వస్తున్నది..? గత పదేళ్లలో ఇవన్నీ ఉండెనా..?' అని కేసీఆర్ ప్రశ్నించారు.

'కాంగ్రెస్ అడ్డగోలు హామీలిచ్చి ఒక్కటంటే ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు. ఆ రోజు మనం లక్ష కళ్యాణలక్ష్మి ఇస్తే.. వీళ్లు దానికి తులం బంగారం కలిపి ఇస్తం అన్నరు. ఒక్కలకన్నా తులం బంగారం వచ్చిందా..? రైతుబంధు అందరికి వచ్చిందా..? ప్రతి మహిళకు రూ.2,500 ఇస్తం అన్నరు. ఎవరికన్న వచ్చినయా..? అనాడు రెండు దఫాలుగా మేం లక్ష రూపాయల చొప్పున రుణ మాఫీ చేసినం. పదవిలోకి రాంగనే ముఖ్యమంత్రి ఓ మాట చెప్పిండు. కేసీఆర్ లక్ష రూపాయలు రుణమాఫీ చేసిండుగా ఇగ మేం రూ.2 లక్షల రుణమాఫీ చేస్తం అన్నడు. డిసెంబర్ 9న ఉదయం పదిన్నర గంటలకే మాఫీ అన్నడు. అయ్యిందా..? ఎక్కడ కూడా రుణమాఫీ కాలే' అని కేసీఆర్ అన్నారు. ఎన్నికల్లో ఓట్లుపడే సమయంలో గోదావరి నదిని ఎత్తుకుపోతా అని ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్ర ప్రభుత్వానికి నోటిఫికేషన్ పంపిండని.. ఈ చేతగాని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నోరుమూసుకొని పడి ఉందని బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు మండిపడ్డారు.

## ఏడాదిలోపే రాష్ట్ర రాజకీయాలను కేసీఆర్? మళ్లీ శాసించే రోజు వస్తుంది: కేటీఆర్?

**లోక్ సభ ఎన్నికల్లో 10, 12 సీట్లు గెలుచుకోవాలని బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపు**

**హైదరాబాద్ కేంద్ర పాలిత ప్రాంతం కాకుండా అడ్డుకుంటామని వ్యాఖ్య**

**ఆ శక్తి బీఆర్ఎస్ కు మాత్రమే ఉందని వెల్లడి**



లోక్ సభ ఎన్నికల్లో రాష్ట్రంలో 10, 12 ఎంపీ సీట్లను బీఆర్ఎస్ గెలుచుకుంటే.. ఏడాదిలోపే కేసీఆర్ మళ్లీ రాష్ట్ర రాజకీయాలను శాసించే రోజు వస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారకరామారావు వ్యాఖ్యానించారు. 70 ఏళ్ల వయసులో తుంటి విరిగినా, బిడ్డ జైల్లో ఉన్నా, నమ్మినవాళ్లు మోసం చేసి వేరే పార్టీల్లోకి వెళ్తున్నా కూడా.. కేసీఆర్ బస్సుయాత్ర పేరిట జనంలో తిరుగుతున్నారని చెప్పారు. తల్లి లాంటి పార్టీకి కష్టం వచ్చినప్పుడు పంచాయతీలేమైనా ఉంటే పక్కన పెట్టి అండగా నిలవాలని కోరారు.

### అలా అడ్డుకునే శక్తి బీఆర్ఎస్ కే..

హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగానీ.. కేంద్ర పాలిత ప్రాంతం గానీ కాకుండా అడ్డుకునే శక్తి బీఆర్ఎస్ కు మాత్రమే ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని మార్చకుండా అడ్డుకొనే శక్తి కూడా బీఆర్ఎస్ కే ఉందన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీపైనా విమర్శలు గుప్పించారు.

### మోదీ, రేవంత్ మోసం చేశారు

2014లో బడా భాయి మోదీ మోసం చేసి ఓట్లు దండుకున్నారని.. జన్ ధన్ ఖాతాలు తెరిస్తే ఒక్కొక్కరికి రూ.15 లక్షలు ఖాతాలో వేస్తామని ఓట్లు వేయించుకున్నారని కేటీఆర్ ఆరోపించారు. ఇప్పుడు ఆరు గ్యారంటీల పేరిట చోటా భాయి రేవంత్ మోసం చేశారని మండిపడ్డారు. జాతీయ రహదారుల నిర్మాణం కోసం సెస్ వసూలు చేసిన ప్రధాని నరేంద్ర మోదీ.. మళ్లీ టోల్ చార్జీలు ఎందుకు వసూలు చేస్తున్నారని కేటీఆర్ నిలదీశారు.

### కాంగ్రెస్, బీజేపీ మ్యాచ్ ఫిక్సింగ్

కరీంనగర్ లో బీజేపీ, బీఆర్ఎస్ మధ్యే పోటీ ఉంటుందని.. ఎందుకంటే కాంగ్రెస్, బీజేపీల మధ్య మ్యాచ్ ఫిక్సింగ్ జరిగిందని కేటీఆర్ ఆరోపించారు. అందుకే కాంగ్రెస్ తరఫున ముక్కు, ముఖం తెలియని డమ్మీ అభ్యర్థిని నిలబెట్టారని విమర్శించారు.

## సంపాదకీయం

# వలస బాట పడుతున్న విద్యార్థులు

మన యువతకు మన దేశంలోనే ఉద్యోగాలు దొరకకపోవడం వల్లనే కదా విదేశాలకు పరుగులు తీస్తున్నారు. మన పాలకులు మాత్రం ఓట్ల కోసం కోట్లు కోట్లు అప్పులు చేసి ఉచితాలపై రాయితీలపై సబ్సిడీలపై వ్యయం చేస్తున్నారు ఐక్యరాజ్య సమితి ప్రపంచ వలస రిపోర్టు 2022 ప్రకారం 1990 నుండి 2020 వరకు మన దేశం నుంచి 1.80 కోట్ల మంది వలసపోయారు. 2020 నాటికి ఒక్క అమెరికాలోనే 27 లక్షల మంది మనవారు స్థిరపడ్డారు. అమెరికాలో 45 లక్షల మంది, 25 లక్షలు, సౌదీలో 34 లక్షల మంది భారతీయులు స్థిరపడ్డారు, వీరు అధికంగా ఆయిల్ నిక్షేపాలున్న యునైటెడ్ అరబ్ దేశాల్లో పనిచేస్తున్నారు. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రకారం 3.2 కోట్ల మంది భారతీయులు విదేశాలకు వెళ్లిపోయి ఓవర్సీస్ ఇండియన్స్‌గా ఉన్నారు. ప్రతి సంవత్సరం 25 లక్షల మంది భారతీయులు విదేశాలకు వలస పోతున్నారు ప్రపంచ బ్యాంకు ప్రకారం భారతదేశం జనాభా నిధిని సద్వినియోగం చేసుకోవడం లేదు. పేరుకేమో యంగ్ ఇండియా అయితే, ఈ యంగ్ యువత విదేశాల పాలవుతున్నది. జనాభాలో యువత ఎక్కువగా ఉంటే జనాభా నిధి అని అంటారు. మనదేశంలో చాలామందికి భూమిగానీ, పెట్టుబడులు గానీ, స్థిరాస్తులు గానీ లేవు. 90 శాతం ప్రజలకు వారి శ్రమే వారి జీవనాధారం. అతి తక్కువ ఆదాయాలతో ఉద్యోగ భద్రత లాంటివి లేని అభద్రతాభావంతో బ్రతుకు లాగుతున్న యువత... ఈ దేశంలో మనకు ఏముందిలే, ఎక్కడికో పోయి బ్రతుకుదాములే అనుకుంటూ, ఈ దేశ ఉత్పత్తి ప్రక్రియలో తమను ఉపయోగించుకునే వారే లేరని తీవ్ర నిరాశతో ఉన్నది.2014 ఎన్నికల్లో ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మాట ఏమైందో గానీ ఉన్న ఉద్యోగాలు పోయాయి. మన దేశ జీడీపీలో కుటుంబాల అప్పులు 2022-2023లో 40 శాతానికి చేరుకున్నది. ప్రజల పొదుపు శాతం మాత్రం ఐదు శాతానికి పడిపోయింది. ఇంత తక్కువ స్థాయిలో పొదుపు ఉండడం గత 47 సంవత్సరాల కాలంలో ఎప్పుడు లేదని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తెలియజేస్తున్నది. 2011-12, 2019-20 మధ్య కాలంలో సగటున దేశ ప్రజల పొదుపు జీడీపీలో 7.6 శాతంగా ఉండేది. ప్రజల ఆదాయాలు క్రమంగా తగ్గిపోవడం వలన పెరుగుతున్న వినియోగ వ్యయం ఆదాయాల స్తబ్దత వలన మరోవైపు నిత్యావసర వస్తువుల ధరలు చుక్కలు అంటుతుండడం వలన పేదల వాటా జీడీపీలో క్రమంగా తగ్గిపోతున్నది. ఐక్యరాజ్యసమితి ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ వారి ప్రకారం 34 వంతు ప్రజలు పోషక ఆహార లోపంతో ఉన్నందువలన గత్యంతరం లేక మన పాలకులు 80 కోట్ల మందికి ఉచితంగా రేషన్ బియ్యం, 50 కోట్ల మందికి ఉచిత ఆరోగ్య కార్డులు ఇవ్వాల్సి వస్తోంది. ప్రపంచంలోనే ఇది అతిపెద్ద వలస అని చెప్పాల్సి ఉంటుంది. ఇలాంటప్పుడు దేశ ఆర్థిక అభివృద్ధి ఎలా జరుగుతుంది?సాధారణంగా తమ పిల్లలను బాగా చదివించగలిగితే తమ కుటుంబాలు బాగుపడతాయని తల్లిదండ్రులు భావిస్తారు. అయితే వారి ఆదాయ స్థాయి అంతంత మాత్రమే. అటువంటప్పుడు ప్రభుత్వాలే యువతకు కావలసిన సౌకర్యాలపై అంటే విద్య వైద్యం సాంకేతిక పరిజ్ఞానం తదితర వాటిపై ఖర్చుపెట్టి వీరిని దేశాభివృద్ధికి ఉపయోగించుకోవాలి. 2040 నాటికి మన జనాభాలో 59 శాతం మంది యువకులే ఉంటారు. మీరు మన దేశ అభివృద్ధికే కాకుండా ప్రపంచ దేశాల అభివృద్ధికి కూడా తోడ్పడుతూ, ప్రపంచానికే మెరిసే స్టార్స్ లాగా ఉంటారు. అయితే వారికి కావాల్సిన విద్య, వైద్య, ఆహారం తదితర వాటిపై ఖర్చు చేసే వారేరి. ఇండియా ఎంప్లాయిమెంట్ రిపోర్ట్ 2024 ప్రకారం భారతదేశంలో పని చేసే వయసు వారు (15-59) 2011లో 61 శాతం ఉండగా 2021 నాటికి 64 శాతానికి పెరిగింది. మన యువతలో ప్రతి సంవత్సరం 8 మిలియన్ల మంది ఉద్యోగాల కోసం ఎగబడుతున్నారు. అయితే ఆర్థిక కార్యకలాపాలలో వీరి శాతం 2011లో 52 శాతంగా ఉండగా, 2021 నాటికి 37 శాతానికి పడిపోయింది. 2022 లో నిరుద్యోగ యువత మొత్తం నిరుద్యోగులలో 82.9 శాతం అని ఈ నివేదిక తెలియజేసింది.జనాభాలో పనిచేసే వయసులో ఉన్న వారి శాతం పెరుగుతుంటే యువశక్తి పెరుగుదలకు చిహ్నం.ఆర్థిక అభివృద్ధిలో క్రియాశీలకంగా పాలుపంచుకునేది దేశాన్ని మునుముందు నడిపించేది యువతే. అటువంటిది వారే నిరాశ నిస్పృహలతో పని పాట లేకుండా ఉంటే ఈ దేశానికి దిక్కెవరు? పాలకులు నిరుద్యోగ యువతను నిర్లక్ష్యం చేస్తున్నందున యువత జాతి నిర్మాణంలో భాగస్వాములు కాలేకపోతున్నారు. మన పాలకులు వ్యవహరించే విధానాల వలన కోట్లకొలది యువతీ యువకులు నిరాశ నిస్పృహలతో కొట్టుమిట్టాడుతున్నారు. దీనివల్ల కుటుంబం సమాజం దేశం అశాంతికి గురవుతోంది. యువతలో నూతన ఉత్సాహం నింపి జీవితం పట్ల ఆశలు రేకెత్తించే అలాంటి విధాన కార్యక్రమాలు రూపొందించి చేపడితే, పాలకులు త్రికరణ శుద్ధిగా యువతీ యువకులను అధునాతన ప్రపంచంలో మమేకం చేయగలిగితే, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో కాలాన్ని మించిన వేగంతో యువత పరిగెత్తగలదు. డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన యువత వ్యవసాయ కూలీలుగా పనిచేస్తున్న వైనం పాలకులు ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కావడం లేదు. జనాభా నిధిగా ఉన్న యువతను మన దేశ ఆర్థిక అభివృద్ధిలో క్రియాశీలకంగా పాలుపంచుకునే విధంగా చేయనిదే ప్రపంచ దేశాలలో మనదేశం మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ కావడం అసంభవం.

# విశాఖ ఉక్కు ఉద్యమం నేపథ్యం



విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు నినాదంతో పెద్ద ఎత్తున ఉద్యమించి సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణకు సిద్ధమైన నేపథ్యంలో, కేంద్ర ప్రభుత్వ వైఖరికి, ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా మరో ఉద్యమానికి తెర లేచి మూడేళ్లు అయింది.విశాఖ పట్టణంలో ఉక్కు పరిశ్రమ కోసం జరిగిన ఉద్యమం.... ఈ ఉద్యమాన్ని తెన్నేటి విశ్వనాథం నాయకుడై ముందుండి నడిపించారు. తాటికొండ ఎమ్మెల్యే టి. అమృత రావు, ప్రత్తి శేషయ్య లాంటి నాయకులు ఈ ఉద్యమంలో పాల్గొన్నారు. ఈ ఉద్యమంలో భాగంగా 32 మంది ప్రాణాలర్పించారు. విశాఖ ఉక్కు- ఆంధ్రుల హక్కు 57ఏళ్లు దాటినా తెలుగు ప్రజల హృదయాలలో మరచి పోలేని జ్ఞాపకాలను ఇప్పటికీ గుర్తించే అలాంటి నినాదాన్ని అమృత తుల్యం చేసి, శాశ్వతం చేసిన మహనీయుడు తమనంపల్లి అమృతరావు. విశాఖలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాల్సిందేనని ఎలుగెత్తి అరచి ఒకే ఒక గొంతు అమృతరావుదే. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం 56 రోజులు అకుంఠిత దీక్ష చేపట్టి, అమరణ దీక్షలోనే అసువులు బాసిన అమరజీవి పొట్టి శ్రీరాములు బాటను నడచి, చరిత్ర గర్వించిన మరో గొప్ప ఉద్యమానికి ఆవిష్కరణ జరిగిన రోజు. అదే "విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు" నినాదంతో అమృతరావు చేపట్టిన పోరు. అన్ని రాజకీయ పక్షాలతో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో తెన్నేటి విశ్వనాథం, యం.వి.భద్రం, రావిశాస్త్రి, చౌదరి సత్యనారాయణ తదితరులు ప్రసంగించారు. అమృతరావు దీక్షకు మద్దతుగా జనసంఘ్ పార్టీ నాయకులు, ప్రజాపార్టీ నాయకులు దీక్ష చేశారు.

అమృతరావు దీక్ష విరమింప జేయాలని నాటి పీసీసీ అధ్యక్షుడు తిమ్మారెడ్డి, వావిలాల గోపాలకృష్ణయ్య, అప్పడు దొర, భాట్టం శ్రీరామ్మూర్తి కొందరు కాంగ్రెస్ నాయకులు కేంద్రాన్ని కోరారు. అప్పటి ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి పాటు, ఎంపీలు, మంత్రులు అంతా కూడా ఆయనను దీక్ష నుంచి విరమించు కోమని కోరారు. అదేం కుదరదు కచ్చితమైన ప్రకటన రావాల్సిందే, లేదా నా చావును అంతా చూడాల్సిందేనని భీష్మించుకు కూర్చున్నారు. కొత్తగా ప్రధానమంత్రి అయిన శ్రీమతి ఇందిరాగాంధీ దృష్టిలో విశాఖ ఉక్కు ఉద్యమం పడింది. అమృతరావు మొండితనాన్ని గురించి ఆమె తెలుసుకున్నారు. విశాఖలోనే ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేస్తామని లిఖిత పూర్వకంగా ఇచ్చారు. కాసు బ్రహ్మానందరెడ్డి విశాఖకు నేరుగా వచ్చి, కలెక్టరేట్ వద్ద దీక్షలో ఉన్న అమృతరావుకు కేంద్రం ప్రకటనను వినిపించి, నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు. ఆ విధంగా విశాఖలో 1971లో ఉక్కు కర్మాగారం ఏర్పడింది. కర్మాగారం కోసం కురుపాం జమీందారులు 6000 ఎకరాలను 1970లో దానం చేసారు. 1970 జూన్ లో ఏర్పాటు చేసిన స్థల పరిశీలన కమిటీతో కర్మాగారపు ప్రణాళి కలు మొదల య్యాయి. 1971 జనవరి 20న ఇందిరా గాంధీ చేత కర్మాగారం యొక్క శంకు స్థాపన కార్యక్రమం జరిగింది. 26వేల ఎకరాల విస్తీర్ణంలో ఈ కర్మాగారం ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనికి 10వేల కోట్ల రూపాయలతో 20 ఎకరాల భూమి నిచ్చి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సహకరించింది. 1977 లో నిర్మాణం మొదలైంది.

1979లో రష్యాతో ఒప్పందం కుదుర్చు కున్నారు. రూ.3897.28 కోట్ల అంచనా తో 3.4 మిలియన్ టన్నుల సామర్థ్యం గల కర్మాగార నిర్మాణం ప్రారంభించారు. కానీ నిర్మాణంలో ఎన్నో అడ్డంకులు ఎదురు కావడం, ప్రభుత్వాలు మారడం వలన ఇది పూర్తవ డానికి 20 ఏళ్లు పట్టింది. పూర్వ సంయుక్త రష్యా సహకారంతో నివేదికలో అనేక మార్పులు చేర్పులు జరిగాయి. నాటి సీఎం బ్రహ్మానంద రెడ్డి కృషికి 1980లో ఇందిరా గాంధీ చొరవ తోడై, ఫలితంగా 80 నుండి 1983 వరకు విశాఖ ఉక్కు కర్మాగారం వేగం పుంజుకుంది. రష్యాతో సాంకేతిక ఒప్పందం చేశారు. 1980 నవంబరులో దస్తూర్ ఢ కో సమగ్ర నివేదిక సమర్పిం చింది. కోక్ ఒవెన్, సెగ కొలిమి, సింటర్ ప్లాంట్ల రూప కల్పనకై పూర్వపు రష్యా దేశంతో 1981 ఫిబ్రవరిలో ఒప్పందం కుదిరింది. 1982 జనవరిలో సెగ కొలిమి నిర్మాణానికి, ఉద్యోగస్థుల పట్టణానికి శంకు స్థాపన జరిగింది. 1982 ఫిబ్రవరిలో రాష్ట్రీయ ఇస్పాత్ నిగం లిమిటెడ్ ఏర్పడింది. 1982 ఏప్రిల్ నెలలో వైజాగ్ స్టీల్, భారతీయ ఉక్కు సంస్థఉండి విడివడి =×చీూ గా గుర్తింపు పొందినది. వైజాగ్ స్టీల్ గా ప్రసిద్ధమైన విశాఖ ఉక్కు కర్మాగారం భారతదేశం లోని అత్యాధునిక మైన ప్రభుత్వరంగ ఉక్కు తయారీ దారు. ఇది, విశాఖ పట్టణం నగరానికి దాదాపు 26 కిలోమీటర్ల దూరంలో, జర్మనీ, సోవియ ట్ రష్యాల సాంకేతిక సహకారంతో నిర్మించ బడింది.

1987 డిసెంబరు నాటికి కర్మాగారం నిర్మాణం పూర్త య్యింది. 1990 సెప్టెంబరులో ఉత్పత్తి ప్రారంభ మైంది. అప్పటికి నిర్మాణ వ్యయం రూ.9 వేల కోట్లకు చేరుకుంది. 1992 ఆగస్టు 8న అప్పటి ప్రధాని పి.వి. నరసింహా రావు విశాఖ ఉక్కు కర్మాగారాన్ని జాతికి అంకితం చేశారు. మొదట్లో ఉక్కు ఉత్పత్తిలో దేశంలోనే మొదటగా నిలిచింది. 1994లో మొదటి సారిగా రూ.50 కోట్ల నికర లాభాలను ఆర్జించింది. కానీ కర్మాగారం నిర్మాణం కోసం నిధులు లేక పోవడంతో ఇతర సంస్థలపై ఆధార పడటంతో 1998-2000 సంవత్సరంలో ఖాయిలా పరిశ్రమగా మిగిలింది. ఈ సందర్భంగా ఉక్కు కార్మిక సంఘాలు అనేక ఉద్యమాలు చేపట్టడంతో కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి ఉక్కు వడ్డీలను ఈక్విటీగా మార్చడం జరిగింది. ఆ తర్వాత ఉక్కు ఉత్పత్తిలో అగ్రగామిగా ఉంటూ ప్రపంచ శ్రేణి ఉక్కు కర్మాగారంగా నిలబడింది. కర్మాగారం యొక్క ఉత్పత్తులు మన్నిక కలిగినవిగా దేశ విదేశాలలో పేరుగన్నవి. సంస్థ రాబడిలో 80% జపాన్, జర్మనీ, అమెరికా సంయుక్త రాష్ట్రాలు, దుబాయ్, సింగపూర్, ఆస్ట్రేలి యా, దక్షిణ అమెరికా దేశాలకు చేయ బడుతున్న ఎగుమతుల ద్వారానే వస్తున్నది. 33వేల ఎకరాలలో విస్తరించి ఉన్న వైజాగ్ స్టీల్, భారత దేశంలో తీర ప్రాంతంలో ఉన్న ఏకైక ఉక్కు కర్మాగారం. 3.6 ఎం. టి గా ఉన్న ఉత్పత్తి సామర్థ్యాన్ని 6.3ఎం. టి కి పెంచే రూ. 8,692 కోట్ల విస్తరణ ప్రాజెక్టును నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ 2009 మే 29న ప్రారంభించారు.

మన్మోహన్ సింగ్ ప్రధాన మంత్రి పాలనలో దాని ఉత్పత్తి సామర్థ్యం పెంచారు. 2010 నవంబరు 10న నవరత్న హోదా పొందినది. కర్మాగారం విస్తరించి ఉన్న ప్రాంతం, భారత దేశం, ఆసియా మైనర్ లలోనే అతి పెద్దది. సంవత్సరానికి 21 మిలియన్ టన్నుల సామర్థ్యం ఉన్నప్పటికీ, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ముడి పదార్థాల కొరత, కొవిద్ 19 మహమ్మారి, మార్కెట్ తిరోగ మన కారణాల వల్ల 7.3 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంకు తగ్గింది. విశాఖ స్టీల్ ప్లాంట్ కు స్వంత ఇనుప ఖనిజం గనులు లేక పోవడం వల్ల ఏటా విశాఖ స్టీల్ సుమారు మూడు వేల కోట్లు ఇనుప ఖనిజం కోసం అదనంగా ఖర్చు చేస్తున్నది. టాటా స్టీల్, స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా, జిందాల్ స్టీల్, ఇతర ప్లాంట్లకు... స్వీయ ముడి సరుకు సమకూర్పు లేకుండా, నేషనల్ మినరల్ కార్పొరేషన్ నిర్వహణ లో బైలాదిలా గనులు, ఆస్ట్రియా నుండి ముడి బొగ్గు సరఫరాపై విశాఖ ప్లాంట్ ఆధార పడి ఉండడం వల్ల సమస్యలు ఎదురవు తున్నాయి. ఇలా మరో రెండేళ్ల పాటు నష్టాలు రావడం తథ్యమనే భావనతో, కేంద్రం ప్రైవేటీకరణ నిర్ణయం తీసుకుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సీమాంధ్ర, తెలంగాణకు చెందిన నేతలు పోరాటాలు, కొందరి ప్రాణ త్యాగంతో పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కు సంస్థ నేడు ప్రైవేటు పరం కావడాన్ని ప్రజలు జీర్ణించు కోలేక పోతున్నారు.

వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశం విషయంలో అన్ని రాజకీయ పార్టీలు ఏకతాటిపైకి వచ్చాయి. "విశాఖ ఉక్కు ఆంధ్ర ప్రదేశ్ ప్రజల హక్కు" అనే నినాదం రాష్ట్ర వ్యాప్తంగా వినిపిస్తోంది. వైజాగ్ స్టీల్ ను ప్రైవేటీకరణ చేయవద్దంటూ అధికార వైఎస్ఆర్‌సీపీ తో పాటు టీడీపీ, వామపక్షాలు గళమెత్తాయి. సెంటర్ ఫర్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు), ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటియుసి), ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఐఎన్‌టియుసి) లతో కూడిన ఉమ్మడి కార్యాచరణ కమిటీ (జెఏసి) పేరిట ఉద్యోగులు ప్రైవేటీకరణ చర్యకు వ్యతిరేకంగా ఆందోళనను ఉధృతం చేసే కార్యాచరణ చేపట్టారు. విశాఖ స్టీలు కర్మాగారాన్ని అమ్మాలనే కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలను మూడేళ్ల కాలంగా ఎదిరిస్తునే ఉన్నారు.. నిరసన గళాలు ప్రకటిస్తూనే ఉన్నారు. ఆంధ్రుల ఆత్మ గౌరవం పేరిట అన్ని ప్రాంతాలలో అఖిల పక్ష సమావేశాలు, కోటి సంతకాల సేకరణ ఉద్యమాల లాంటివి నానాటికీ ఉద్ధృతం అవుతున్నాయి. విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమం పురుడు పోసుకుని, ఫిబ్రవరి 12వ తేదీ నాటికి మూడేళ్లు పూర్తి అయింది.

# సంకట హర చతుర్థి

కృష్ణ పక్ష చతుర్థిని సంకష్ట హర చతుర్థి అంటారు. సంకట హర చతుర్థి మంగళవారం నాడు వస్తే అంగారక సంకష్ట చతుర్థి అంటారు. వినాయకుని ఆరాధకులు సంకట వినాయక వ్రతం అనేది అత్యంత ప్రాముఖ్యమైన వ్రతంగా భావిస్తారు. ఆ రోజు అంతా ఉపవాసం వుండి సంకట గణేష పూజ సాయంకాలం జరిపి, చంద్రదర్శనం అయినాక వారి ఉపవాసంకు ముగింపు పలికి ఏదన్నా తింటారు. సంకట చతుర్థి ప్రాముఖ్యత భవిష్య పురాణంలోనూ నరసింహ పురాణంలోనూ చెప్పబడింది. సంకట చతుర్థి మహత్యం శ్రీ కృష్ణుడు యుధిష్టరునికి వివరించాడు. సంకట అంటే కష్టములు, ఇబ్బందులు, సమస్యలను హర అంటే హరించేది అని అర్థం. ఋగ్వేదంలో గణపతి వేదాలు, జ్ఞానములకు, కర్మిష్టులకు, సర్వవ్యాపక భక్తుల ప్రభువని సర్వగణాలకు అధిదేవతని, సర్వా హ్లాదకరుడని, సర్వులకు జ్యేష్టుడని, అధినాయ కుడని, ఉత్తమ కీర్తి సంపన్నుడని కీర్తించబడ్డాడు. గణపత్యథర్వ శీర్షోపనిషత్తులో గణపతి సర్వవ్యాప్తమైన పరబ్రహ్మ స్వరూపమని సృష్టి స్థితి లయములకు కారకుడని, సర్వ కార్యము లకు సృష్టికి కర్త హర్త అని ఆనందమయుడని చిమ్మయుడని, లంబోదరుదని, శూర్పకర్ణుడు రక్తంగుడిగా అభివర్ణించారు. అటువంటి గణపతి సంకటాలను దూరం చేసేవాడని సంకట హరుడుగా పూజించడం అనాదిగా వస్తున్నదే. సంకటహరుని పూజించడానికి కృష్ణ పక్ష చతుర్థి ప్రసిద్ధి.

సంకట హర చతుర్థి గురించి శ్రీకృష్ణుడు, ధర్మరాజుకు వివరించినట్లు పురాణ కథనం. భవిష్య, నరసింహ పురాణాల ప్రకారం, ఒక సారి ఇంద్రుడు, గణేశ ఉపాసకుడైన భృషుండి అనే మహాముని ఆశ్రమం నుండి, విమానంపై ఇంద్ర లోకానికి తిరిగి వెళుతూ, శూరసేన మహారాజు రాజ్యం మీదుగా వెళ్ళే సమయాన మహా పాపాత్ముడొకడు, విమానాన్ని చూసినంతనే విమానం నేలపై దిగి పోతుంది. తేజో విరాజితమైన విమానాన్ని శూరసేనుడు చూడబోయి,



ఇంద్రుడిదని తెలుసుకుని, ఆగి పోవడానికి కారణమడిగి ఇంద్రుని ద్వారా విని, మళ్ళీ లేచే ఉపాయం ఏదని అడుగుతాడు. ఆనాడు బహుళ పంచమి ఐనందున, గత దినం చతుర్థినాడు ఉపవసించిన భక్తులు ఉపవాస ఫలాన్ని దారబోస్తేనే, విమానం మళ్ళీ లేవగలదని ఇంద్రుడు వివరిస్తాడు. శూరసేనుని ఆజ్ఞానువర్తులైన సైనికులు రాజ్యమంతా వడబోసినా అట్టి భక్తులు దొరకనిస్థితిలో నిరాశకు లోనుకాగా, ఆసమయం లోనే మృతి చెందిన ఒక స్త్రీని గణపతి దూత తీసుకెళుతుండడం చూసి ఇదేమిటని సైనికులు అడుగుతారు. ఆమె గతదినం నిద్రలో ఉపవాసంతో ఉండి, రాత్రి చాలాసేపైనాక మెలకువ వచ్చి భోజనం చేసిందని, తెల్లవారి మృతి చెందినదని, అలాగే జీవితంలో ఒకసారైనా సంకటహర చతుర్థి ఆచరిస్తే గణపతి లోక ప్రాప్తి లభించగలదని చెప్పారు. ఆమె శరీరాన్ని తమకు ఇవ్వాలని సైనికులు కోరగా, గణపతి దూత నిరాకరిస్తాడు. అదే సమయంలో ఆమె శరీరం నుండి వీచిన పెనుగాలి ఇంద్రుని విమానాన్ని స్పృశించిన వెంటనే అది పైకి లేస్తుంది.

కృష్ణ పక్ష చతుర్థి సంకష్టహర, సంకటహర చతుర్థి అంటారు. ఈరోజు దినమంతా ఉపవాస ముండి, సాయంత్రం, నిశి పూజ, చంద్రదర్శనానంతరం భోజనాలు చేయడం, నిర్దేశిత ఆచారం. ఇలా చేస్తే సకల కష్టాలు, సంకటాలు తొలగి పోయి, సంకట నాశకుడైన విఘ్న నాయకుని కృపకు పాత్రులు, జన్మరాహిత్యం . మోక్షం సిద్ధించి, సప్త జన్మలు అవసరం లేకనే శాశ్వత గణేశ ప్రాప్తి కలుగనున్నట్లు పురాణాలు వివరిస్తున్నాయి. తలపెట్టిన పనులకు విఘ్నాలు కలుగుతూ అశాంతి, మానసిక, శారీరిక రుగ్మతలు, రుణ బాధలు, అనేక కష్టాలు కలుగుతున్నప్పుడు దుష్టగ్రహ పీడన నివారణ కొరకై ప్రతి నెలా సంకష్టహర చవితి నాడు యథాశక్తి విఘ్నేశ్వరుని పూజలు జరపడం సంప్రదాయం. కృష్ణపక్ష చవితి తిథి మంగళవారం తో కూడి వస్తే అంగారక చతుర్థి అంటారు. సంకట హర చతుర్థి నాడు కలశ, గణపతి పూజ, పుణ్యాహావాచనం, మహా గణపతి అధర్వ శీర్ష పూజలు, అభిషేకం, అష్టోత్తర అర్చనలు, నివేదన, హారతి, మంత్రపుష్పం, నీరాజన, తీర్థ ప్రసాద వితరణాది సాంప్రదాయక క్రతువులను నిర్వహించడం, భక్తుల గోత్రనామాదులతో ప్రత్యేక అర్చనలు, గణపతి ఉపనిషత్ యుక్త అభిషేకాదులను నిర్వహించు కోవడం, భక్తులు తమ స్వగృహాలలోనూ గణపతి పూజ లొనరించి రాత్రి చంద్ర దర్శనానంతరం అరగించడం సనాతన సంప్రదాయం. వినాయకుని అనుగ్రహ ప్రాప్తికై, కుజుడు చేసిన తపస్సు ఫలితంగా, మాఘ కృష్ణ చతుర్థి దినాన చంద్రోదయ వేళలో పది భుజాలు కలిగిన బాలుని రూపంలో ప్రత్యక్షమై ఆ నాడు మంగళవారం కనుక కుజుని పేరు మంగళుడని నామకరణం చేసి, అంగారక సంకష్ట చతుర్థి నాడు వినాయక వ్రతాచరణ ద్వారా కుజ దోష సమస్యలు తొలగి పోగలవని, సంకటాలన్ని తొలిగి సఫలత లభించగలదని వరం ప్రసాదించారని పురాణాలు స్పష్టం చేస్తున్నాయి.

# స్థానిక వార్తలు

## జాతీయ స్థాయి అబాకస్ పోటీ పరీక్షలో సాయి సంస్కృతికి తృతీయ స్థానం




**వాస్తవ నేస్తం,జుక్కల్ (మద్నూర్):** కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రానికి చెందిన వడ్డేవార్ సాయి సంస్కృతి జాతీయ స్థాయి అబాకస్ పరీక్షలో తృతీయ స్థానం సాధించినట్లు న్యూ ఆదర్శ్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్ తెలిపారు. ఆదివారం హైదరాబాద్ నిర్వహించిన జాతీయ స్థాయి అబాకస్ పోటీలలో సాయి సంస్కృతి ఉత్తమ మార్కులు సాధించినట్లు వివరించారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో మూడవ స్థానం సాధించిన సాయి సంస్కృతిని పాఠశాల ఉపాధ్యాయ బృందం, పాఠశాల యాజమాన్యం, గ్రామస్థులు అభినందనలు తెలియజేశారు.

## బాన్సువాడ కాంగ్రెస్‌లో బయట పడ్డ విభేదాలు..కొట్టుకున్న నేతలు



**కామారెడ్డి :** కామారెడ్డి జిల్లా కాంగ్రెస్‌లోవర్గ విభేదాలు మరోసారి బయటపడ్డాయి. ఎన్నికలు సమీపిస్తున్న వేళ కలిసికట్టుగా ముందుకెళ్లాల్సిన సమయంలో నాయకులు ఎవరికి వారే అన్నట్లు వ్యవహరిస్తుండటంతో క్యాడర్‌లో అయోమయం నెలకొంది. తాజాగా బాన్సువాడలో జిల్లా కాంగ్రెస్ నేతలు ఏనుగు రవీందర్ రెడ్డి అంబర్ సింగ్ మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. చందూరు ఎన్నికల కమిటీ వేషయంలో ఇద్దరు నేతలు గొడవపడ్డారు. పార్టీ కమిటీ ఏర్పాట్లపై సమాచాం ఇవ్వకపోవడంతో అంబర్ సింగ్ అభ్యంతరం వ్యక్తం చేశారు. నేతలిద్దరూ పరస్పరం తొసేసుకున్నారు. పార్టీ కార్యకర్తలు వారిని సముదాయించే ప్రయత్నం చేశారు. ఐక్యంగా లేకుండా ఇలాగే ముందుకెళ్తే ఎన్నికల్లో గెలవడం కష్టమేనని ఆ పార్టీ నేతలే చర్చించుకోవడం గమనార్హం. అసలే బలహీనంగా పార్టీ ఇంటి గొడవలతో మరింత బలహీనమవడం ఖాయమని కాంగ్రెస్ నేతలు అంటున్నారు.

## కుళ్లిన కూరగాయలతో భోజనం.. రోడ్డెక్కిన విద్యార్థులు

**జగిత్యాల :** కుళ్లిన కూరగాయలతో భోజనం పెడుతున్నారని ఆరోపిస్తూ విద్యార్థులు ఆందోళనకు దిగారు. రోడ్డుపై కూరగాలను పడబోసి తమ నిరసన తెలిపారు. వివరాల్లోకి వెళ్తే..నిజామాబాద్ జిల్లా నాందేవ్ వాడలోని ఎస్టీ ప్రభుత్వ హాస్టల్లో నాణ్యత లేని భోజనం పెడుతున్నారని, కుళ్లిన కూరగాయలతో వంట చేస్తున్నారని విద్యార్థుల ఆగ్రహం వ్యక్తం చేశారు. హాస్టల్ విద్యార్థులు మురిగిన కూరగాయలు రోడ్డు మీద పోసి తమ నిరసనను వ్యక్తం చేశారు. అధికారులు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి భోజనం ఎవరైనా తింటారా? అని ప్రశ్నించారు. విద్యార్థుల ఆందోళనతో రోడ్డుపై వాహనాలు నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విద్యార్థులతో మాట్లాడి ఆందోళన విరమింజేసే ప్రయత్నం చేశారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మోదీ వేవ్ తెలంగాణలోనూ కనిపిస్తోంది: కొండా

**హైదరాబాద్:** దేశవ్యాప్తంగా, రాష్ట్ర వ్యాప్తంగా నరేంద్రమోదీ వేవ్ కనిపిస్తోందని బీజేపీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన ఆదివారం శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మాదాపూర్, హైదర్‌నగర్ ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనూ బీజేపీ అత్యధిక స్థానాలు గెలుచుకోబోతుందని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీని ఎన్నికల్లో న్యాయబద్ధంగా కాంగ్రెస్ ఎదుర్కోలేకపోతోందని ఆయన విమర్శించారు. ఆ పార్టీ ముస్లిం ఓటు బ్యాంక్ రాజకీయాలకు పాల్పడుతోందని ఆరోపించారు. ఎంఐఎం కన్నా కాంగ్రెస్ కే ముస్లిం వర్గాల ఓట్లు అధికంగా పోలవుతాయని విశ్వేశ్వర్‌రెడ్డి చెప్పారు. ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా మియాపూర్ ప్రాంతంలోని దివ్యశక్తి అపార్ట్‌మెంట్, మయూరి నగర్ పార్క్, వేర్టెక్స్ ప్రైడ్, హైదర్‌నగర్ పరిధిలోని వశిష్ట అపార్ట్‌మెంట్, కావ్య గ్రీన్ అపార్ట్ మెంట్, వేర్టెక్స్ ప్రెసెంట్, వేర్ టెక్స్ కళ్యాణ్ రెసిడెన్సీ, ఎస్సార్ రెసిడెన్సీ, జలవాయు విహార్ కమ్యూనిటీహాల్ తదితర ప్రాంతాల్లోని ప్రజలతో ఆయన మాట్లాడారు. మే 13న జరగనున్న పోలింగ్‌లో కమలం గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి బీజేపీ నాయకుడు రవికుమార్ యాదవ్, గచ్చిబౌలి కార్పొరేటర్, గంగాధర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, హరిబాబు, రాజు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి : ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల : జగిత్యాల పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసుకునేందుకు నిజామాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం బాజిరెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. జగిత్యాల పట్టణంలోని వివేకానంద మినీ స్టేడియం, ఎస్‌కేఎన్ఆర్ కాలేజీ గ్రౌండ్, రోటరీ పార్క్, ధరూర్ క్యాంప్‌లలో వాకర్లను, వాకర్ అసోసియేషన్ సభ్యులు, యువకులను కలిశారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పట్టణాభివృద్ధికి అందరు సహకరించాలన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించడమే నా ధ్యేయం





**అవకాశం ఇవ్వండి ఆదివాసి గూడాలను అభివృద్ధి చేస్తా**

**- విద్య, ఆరోగ్యానికి ప్రధాన్యత**

**- స్వతంత్ర ఎంపీ అభ్యర్థి రాథోడ్ సుభాష్**

**వాస్తవ నేస్తం,నిర్మల్:** ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ, విద్య ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తానని, మీ అమూల్యమైన ఓటు వేసి తనను ఎంపీగా గెలిపించాలని స్వతంత్ర ఎంపీ అభ్యర్థి రాథోడ్ సుభాష్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఆదివారం నిర్మల్, ఆదిలాబాద్, బేల, సారంగాపూర్ మండలాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గతంలో గెలిచి కనీసం ప్రజలకు మొఖం కూడా చూపెట్టని నాయకులు మళ్ళీ పోటీలో ఉన్నారని ఈ సారి మోసపోకుండా, మోసపూరిత మాటలు నమ్మకుండా ధర్మ రక్షణతో పాటు ఆ ధర్మాలను ఆచరించే ప్రజల అభివృద్ధి కూడా చేస్తానని అన్నారు. నిర్మల్ జిల్లాలోని రవీంద్ర నగర్ రఘునాథ్ పూర్, రవీంద్ర నగర్, ఖండేపల్లి, ధన్నూర్, నాక తండా, సారంగా పూర్, అడెల్లి దేవస్థానంలో ప్రచారం నిర్వహించారు. బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ మందిరం ప్రతి తండాలో ప్రభుత్వ నిధులతో



నిర్మించి ఇస్తానని అన్నారు. ప్రభుత్వంలో ఉండే దేవాదాయ ధర్మాదాయ శాఖ ద్వారా ఎన్నో మందిరాలు నిర్మించవచ్చు కానీ ధర్మ పేరిట ఓట్లు పొంది గెలిచిన తరువాత కనీసం గెలిపించిన ప్రజలు ఎట్లా ఉన్నారో కూడా చూడరని అన్నారు. మధుర (లబాన) మరియు లంబాడా (బంజారా) సోదరులు అన్నదమ్ములని ఇప్పటి వరకు వారి ఓట్లను సెంటి మెంట్ తో వాడుకుని కనీసం వారి గ్రామాల వైపు కన్నెత్తి చూడలేదని అన్నారు. ప్రతి మధుర సోదరుల గ్రామంలో మందిరంతో పాటు కావాల్సిన మౌలిక వసతుల కల్పిస్తానని అన్నారు. ఆదిలాబాద్ జిల్లా బేల మండలంలో సైద్ పూర్, పల్సి తండా గ్రామాల, సాత్నాలా, దీపాయి గూడ, జామిడి గ్రామాల రోడ్ల అధ్వాన పరిస్థితులు, గ్రామాల్లో కనీసం డ్రైనేజీ లు కూడా లేని పరిస్థితిని ప్రజలు ఎంపీ అభ్యర్థి సుభాష్ రాథోడ్ తెలిపారు. నాకు ఏ పార్టీ అంటూ లేదు, ఎవరు నాకు హై కమాండ్ లేరని నేను గెలిచినపుడు నా ప్రజలే నా హైకమాండ్ అని అన్నారు. అయోధ్యలో బీజేపీ ప్రభుత్వం రామ మందిరంతో పాటు మస్జిద్ కూడా నిర్మిస్తుందని గుర్తు చేశారు. అందుకే ఈ భారత్ దేశంలో అందరికీ అంతే హక్కులున్నాయని. ఈ కార్యక్రమంలో రాథోడ్ రమేశ్, సర్పంచ్ ఆడే రమేష్, జాదవ్ జైపాల్, రాథోడ్ ఉత్తం,జాదవ్ అంబాజీ, నరేష్, ఉత్తం రాథోడ్, విజయ్, నరేష్, గణేష్, శేష్ రావ్ లాండ్గే, దత్త లాటే, సాయి కుమార్, తరుణ్, హరన్ శ్రీకాంత్, గోవింద్, సంతోష్ గాయిక్వాడ్, తదితరులు పాల్గొన్నారు.

# రాముడు అందరివాడు.. మనమూ జైశ్రీరాం అందాం

మనం సైతం జై శ్రీరామ్ అందామని.. శ్రీరామచంద్రుడు అందరివాడని.. బీజేపీ ఎమ్మెల్యేనో, ఎంపీనో కాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. రాజన్న సిరిసిల్ల వేములవాడ నియోజకవర్గం బూత్ కమిటీ సభ్యుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి రాజధాని, కేంద్ర పాలిత ప్రాంతం, డీలిమిటేషన్‌లో అన్యాయం జరగవద్దు అంటే అడ్డుకునే శక్తి కేవలం గులాబీ కండువాకే ఉందన్నారు. 2014లో బడే భాయ్.. 2024లో చోటా భాయ్ మోసం చేశారన్నారు. రూ.30లక్షల కోట్లు రోడ్ సెస్ పేరిట వసూలు చేసి అందులో సగం సొమ్ముతో అంబానీ లాంటి వాళ్లకు రుణమాఫీ చేశారని ఆరోపించారు. తెలంగాణ పుట్టుకను అవమానించిన వ్యక్తి మోదీ అని మండిపడ్డారు. పదేళ్లలో ప్రజలను మోసం చేసినవాడు నరేంద్ర మోదీ అని.. మనల్ని ప్రజలు ఓడించలేదు.. మనల్ని మనమే ఓడించుకున్నామన్నారు. కరీంనగర్ జిల్లాకు ఏం చేశారో చర్చకు సిద్ధమా బండి సంజయ్ సవాల్ విసిరారు. కరీంనగర్‌లో బీజేపీ-బీఆర్ఎస్ మధ్య పోటీ అన్నారు. పోటీలో కాంగ్రెస్ లేదన్నారు. కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి ముక్కు మొహం తెలియని వారిని తీసుకువచ్చి నిలబెట్టారని విమర్శించారు. కరీంనగర్ పార్లమెంట్‌కు జీవన్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి పోటీ చేయాలని ఉండేదని.. రేవంత్ రెడ్డి, బండి సంజయ్ మ్యాచ్ ఫిక్సింగ్‌లో కరీంనగర్‌కు డమ్మీ అభ్యర్థిని నిలబెట్టారని ఆరోపించారు. కాంగ్రెస్ అభ్యర్థికి కండువా లేకుండా తిప్పాపూర్ బస్టాండ్‌లో నిలబెడితే ఆ పార్టీ కార్యకర్తలు కూడా గుర్తించరన్నారు. 12 ఎంపీ సీట్లు బీఆర్ఎస్‌కి వస్తే రాష్ట్ర రాజకీయాలను శాసించే



రోజు సంవత్సరంలోపు వస్తుందన్నారు. వరి పంటకు ఇస్తానన్న రూ.500 రూపాయల బోనస్ బోగస్ అయ్యిందని.. ఆరు హామీలు అమలుకావడం లేదన్నారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత ఉచిత బస్సు ఉచిత విద్యుత్ పథకాలు కూడా మాయం అవుతాయని.. 70ఏళ్ల వయసులో తుంటి విరిగినా కేసీఆర్ బస్సు యాత్ర పేరిట జనంలో తిరుగుతున్నారన్నారు. తల్లిలాంటి పార్టీకి కష్టం వచ్చినప్పుడు పంచాయతీలు పక్కన బెట్టి ఎండను లెక్క చేయకుండా ముందుకు రావాలన్నారు. రోజులో ఉదయం గంట, సాయంత్రం గంట కష్టపడితే విజయం మనదేనన్నారు. ఫొటోలు దిగి వాట్సాప్‌లో పెట్టడం కాదని.. అన్నీ అడగాలి.. అధికార పార్టీకి తొత్తులుగా మారిన అధికారులు, తోకాడిస్తున్న పోలీసులు మళ్లీ మన మాట వినాలంటే మనకు 10-12 సీట్లు రావాలన్నారు. సంవత్సరంలోగా మళ్లీ కేసీఆర్ రాష్ట్రాన్ని శాసించే రోజు రావాలంటే.. మన గెలుపే సమాధానం కావాలన్నారు. పంచాయతీలు, పగలు పక్కనపెట్టి.. అందరూ కేసీఆర్ మనుషులేనన్నారు.

## అతి తక్కువ సెకండ్ హ్యాండ్ వస్తువులు.. వచ్చిన డబ్బుతో ఏం చేస్తారంటే

**హైదరాబాద్:** మన ఇళ్లలో చాలా వస్తువులు ఏళ్ల తరబడి వాడుతూ ఉంటే ఏదో ఒక రోజు మరమ్మతులకు గురవుతాయి. వాటిని చాలా మంది బయట పడేస్తుంటారు. మరికొందరు మరమ్మతులు చేయించుకుని ఇంకొన్నాళ్లు వాడుకుంటారు. అయితే హైదరాబాద్‌లోని ఓ షాప్ వారు మాత్రం పాత వస్తువులను సేకరించి అమ్మగా వచ్చిన డబ్బును స్వచ్ఛంద సంస్థకు అందిస్తున్నారు. సెకండ్ హ్యాండ్ వస్తువులు కొనాలనుకున్న వారికి ఇది బెస్ట్ స్పాట్. బండ్లగూడలో ఆరాంఘర్ చాంద్రాయణ గుట్టతో కలిపే రహదారి పక్కన సఫా బైతుల్ మాల్ అనే రిపేర్ షాప్ ఉంది. ఇక్కడ అన్ని రకాల వస్తువులను రిపేర్ చేస్తారు. వీటిల్లో ఎక్కువగా ఎలక్ట్రానిక్, గృహోపకరణాలు వస్తువులు ఉంటాయి. ఈ దుకాణాన్ని సఫా బైతుల్ మాల్ అనే స్వచ్ఛంద సంస్థ నడుపుతోంది. ఇళ్లల్లో పాడైపోయిన వస్తువులను సేకరించి వాటిని పడేయడానికి బదులు మరమ్మతులు చేసి తిరిగి విక్రయిస్తారు. అవికూడా అతి తక్కువ ధరలో. అలా సమకూరిన డబ్బును సామాజిక సేవ కోసం వినియోగిస్తారు. ఈ దుకాణంలో ఎవరైనా సెకండ్‌హ్యాండ్ ఫర్నీచర్, గృహోపకరణాలు, పరుపులు, ఫిట్‌నెస్ పరికరాలు, ఎలక్ట్రానిక్స్, పుస్తకాలను కొనుగోలు చేయవచ్చు. సఫా బైతుల్ మాల్ వైస్ ప్రెసిడెంట్ అబ్దుల్ అజార్ మాట్లాడుతూ.. చాలా మంది



పాడైపోయిన వస్తువులను చెత్తలో వేయడాన్ని గమనించానని.. వాటిని సేకరించి మరమ్మతులు చేస్తే ఎలా ఉంటుందనే ఆలోచన కలిగిందని అన్నారు. అందులో భాగంగానే షాప్‌ని ప్రారంభించినట్లు చెప్పారు. "మొదట్లో పాత వార్తాపత్రికలు, పుస్తకాలను సేకరించాం. కానీ చాలా కుటుంబాలు మరమ్మతులకు గురైన ఇతర వస్తువులు కూడా తీసుకోవాలని మమ్మల్ని కోరాయి. వాటిని సేకరించి రిపేర్ చేసి అమ్మాలనుకున్నాం. అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయాన్ని సంక్షేమ కార్యక్రమాలకు వినియోగిస్తాం" అని అజహర్ చెప్పారు. సఫా బైతుల్ మాల్ (%వాదీవీ%) ఓ కాల్ సెంటర్‌ను కూడా నడుపుతుంది. షాప్ అడ్రస్ వివరాలు, వస్తువుల వివరాలు తెలుసుకోవాలనుకునే వారు ఫోన్ కాల్‌లో సంప్రదించవచ్చు. హైదరాబాద్ పరిధిలోని మీ ఇంట్లో పాడైపోయిన వస్తువులేమైనా ఉంటే ఆటోను ఇంటి వద్దకే పంపుతారు. వాటిని షాప్‌నకు తీసుకెళ్లి రిపేర్లు చేస్తారు. ఎస్బీఎంలో ప్రస్తుతం 40 మంది పని చేస్తున్నారని.. వారంతా రిపేర్ అయ్యే ఎలక్ట్రానిక్ వస్తువులను వర్క్‌షాప్‌నకు పంపిస్తారని అజహర్ చెప్పారు. మరమ్మతుల అనంతరం వాటిని దుకాణంలో కొనుగోలుకు ఉంచుతామని తెలిపారు. అలా వచ్చిన డబ్బును అనాథ విద్యార్థుల చదువులకు, ఒంటరి మహిళలు, దివ్యాంగులకు పింఛన్ ఇవ్వడానికి, కిరాణా సామగ్రి అందించడానికి తదితర సేవా కార్యక్రమాలకు ఉపయోగిస్తామని వెల్లడించారు.

# వేసవిలో శీతలాన్ని ఎంజాయ్ చేయాలంటే



మనదేశంలో ప్రకృతి అందాలకు నెలవైన ప్రదేశాలు అనేకం ఉన్నాయి. వాటిల్లో ఒకటి ఉత్తరాఖండ్ లోని ముస్సోరీ. దీనిని కొండల రాణి అని ముద్దుగా పిలుచుకుంటారు. ఇది అందమైన ప్రకృతి దృశ్యాలతో కనువిందు చేసే ప్రదేశం. వేసవిలో హర్యానా, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ వంటి అనేక ప్రాంతాల నుండి పర్యాటకులు భారీ సంఖ్యలో ఇక్కడికి వస్తారు. మనాలి, సిమ్లా లాగా ఇక్కడ వేసవి సెలవులు మొదలైతే ఓ రేంజ్ లో పర్యాటకుల సందడి మొదలవుతుంది. ముస్సోరీలోని మాల్ రోడ్ మాత్రమే కాదు, కెంప్టీ ఫాల్, కంపెనీ గార్డెన్ వంటి అనేక పర్యాటక ప్రదేశాలు ఉన్నాయి. అయితే ఇతర కొండ ప్రాంతాలతో పోలిస్తే ముస్సోరీలో ప్రయాణించడం కొంచెం చౌకగా పరిగణించబడుతుంది. ఇక్కడికి ప్రయాణానికి వెళ్ళే చాలా మంది పర్యాటకులు, కొన్ని పొరపాట్లను చేస్తారు. అలాంటి సమయంలో ఆనందం మొత్తం చెడిపోతుంది.

### ముస్సోరీ పర్యటన

ముస్సోరీ భారతదేశంలోని ఒక కొండ ప్రాంతం. తెలుగు వారు ముస్సోరీకి వెళ్లాలనుకుంటే ముందుగా దేశ రాజధాని ఢిల్లీకి చేరుకోవాలి. లేదా ఢిల్లీ నుంచి ముస్సోరీకి చేరుకుని రైలులో ప్రయాణాన్ని ఎంచుకుంటే, మీరు డెహ్రాడూన్‌లో దిగాలి. లేదా ఢిల్లీ నుంచి %ాజ% బస్సు టిక్కెట్లు రూ. 800 నుంచి 900 వరకు అందుబాటులో ఉన్నాయి. అయితే ఇంకా తక్కువ ధరలో ముస్సోరి చేరుకోవాలనుకుంటే ఉత్తరాఖండ్ రోడ్‌వేస్ బస్సును ఎంచుకోవచ్చు. దీని ధర రూ. 350 నుండి రూ. 400 వరకు ఉంటుంది. ఇందులో ఏసీ సౌకర్యం ఉండదు. అయితే అందమైన దృశ్యాలను వీక్షించుకోవచ్చు. ముస్సోరీకి చేరుకున్న తర్వాత పర్యాటకులు అనేక పొరపాట్లు చేస్తారు. ఇది వారి పర్యటన ఆనందాన్ని పాడు చేస్తుంది. వ్యక్తిగత కారులో వెళ్లేవారు మాల్‌లోకి ప్రవేశించేందుకు రూ.150 ఎంట్రీ ఫీజు చెల్లించాలి. అయితే సాయంత్రం 5 గంటల తర్వాత మాల్‌లోకి ప్రైవేట్ లేదా టూరిస్ట్ వాహనాలను అనుమతించరు. సాయంత్రం సమయంలో ఇక్కడికి చేరుకుంటే పార్కింగ్‌కు రెట్టింపు ధర చెల్లించాలి. అంతేకాదు ప్రైవేట్ పార్కింగ్ సౌకర్యం మాల్ నుండి కొంచెం దూరంలో ఉంది. అటువంటి పరిస్థితిలో మీరు మీ కుటుంబ సభ్యులు చాలా దూరం నడవవలసి ఉంటుంది.

ఇది ప్రముఖ పర్యాటక ప్రదేశం, బ్యాగ్ బరువు అవుతుందని తక్కువ ఆహార పదార్థాలను తీసుకుని వెళ్లారు. అయితే వేసవి సెలవుల కారణంగా ఈ ప్రాంతంలో రద్దీ ఎక్కువగా ఉంటుంది. దీంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడి రైలులో చాలా సేపు వేచి ఉండాల్సి వస్తుంది. అటువంటి పరిస్థితిలో ఆకలితో ఇబ్బంది పడవచ్చు. పిల్లలు మీతో ఉంటే సమస్యలను ఎదుర్కోవలసి ఉంటుంది. కనుక వేసవి సీజన్‌లో ముస్సోరీకి వెళుతున్నట్లయితే బ్యాగ్‌లో డ్రై ఫ్రూట్స్ లేదా ఇతర ఆరోగ్యకరమైన ఆహారపు వస్తువులను తీసుకుని వెళ్ళండి. ఎవరైనా ఇక్కడకు పిల్లలని తీసుకుని వెళ్తే.. తప్పని సరిగా ఉన్ని దుస్తులను తీసుకుని వెళ్ళండి. ఎందుకంటే ఇక్కడ వాతావరణం ఉదయం, సాయంత్రం చల్లగా మారుతుంది. వేసవిలో ఇక్కడ వాతావరణం అద్భుతంగా ఉంటుంది. అయితే మీతో పాటు పిల్లలతో ఉంటే ఖచ్చితంగా వెచ్చని బట్టలు తీసుకుని వెళ్ళండి.

## చింతపండుతో ఆరోగ్యమే కాదు..
## ఇంటికి అందం కూడా.. !



చింతపండు ఈ పేరు వింటేనే చాలామంది నోళ్లలో నీళ్లు ఊరుతుంటాయి. చింతపండును కూరలు, పప్పు, ఇతర వంటకాలు, చట్నీలలో ఎక్కువగా ఉపయోగిస్తారు. చింతపండు ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. చింతపండులో ఉండే విటమిన్ సి రోగనిరోధక వ్యవస్థను బలపరుస్తుంది. ఆరోగ్యకరమైన చర్మాన్ని ప్రోత్సహిస్తుంది. శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌తో సహా అనేక విటమిన్లను కలిగి ఉంది. చింతపండులో ఇనుము, పొటాషియం, మెగ్నీషియం, కాల్షియం వంటి ముఖ్యమైన ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి సరైన ఎముక ఆరోగ్యాన్ని, కండరాల పనితీరును, రక్తపోటు నియంత్రణను నిర్వహించడానికి దోహదం చేస్తాయి. అలాగే, చింతపండులో సహజ యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు. పాలీఫెనాల్స్, ఫ్లేవనాయిడ్స్ వంటి వివిధ బయోయాక్టివ్ సమ్మేళనాలు ఉన్నాయి. ఇవి శక్తివంతమైన యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటాయి. ఈ సహజ సమ్మేళనాలు శరీరంలో మంటను తగ్గించడంలో సహాయపడతాయి. చింతపండు థయామిన్, రిబోఫ్లావిన్ ,నియాసిన్ వంటి ముఖ్యమైన మొత్తంలో %దీ% విటమిన్లను అందిస్తుంది, అలాగే పొటాషియం, మెగ్నీషియం , ఐరన్ వంటి ముఖ్యమైన ఖనిజాలను అందిస్తుంది. ఆర్థరైటిస్, ఇతర ఇన్ఫ్లమేటరీ డిజార్డర్స్ వంటి పరిస్థితులను నిర్వహించడంలో చింతపండు దోహదపడుతుంది. ఇందులో యాంటీఆక్సిడెంట్లు , మెగ్నీషియం సమృద్ధిగా ఉంటుంది, బరువు తగ్గడంలో సహాయపడుతుంది, రక్తంలో చక్కెరను అదుపులో ఉంచుతుంది, రక్తాన్ని శుద్ధి చేస్తుంది, యాంటీ డయాబెటిక్, కళ్ళు , చర్మానికి మంచిది. అంతేకాదు.. చింతపండుతో ఇంట్లోని లోహపు వస్తువులు, పాత్రలు శుభ్రం చేయటానికి కూడా వినియోగిస్తారు. చింతపండుతో శుభ్రం చేసిన ఇత్తడి, రాగి వస్తువులు కొత్తవాటిలా మెరిసిపోతాయని చాలా మందికి తెలియదు. చింతపండుతో వెండి నగలు, వెండి వస్తువులు, రాగిపాత్రలు, ఇత్తడి వస్తువులు ఈజీగా శుభ్రం చేసుకోవచ్చు. అంతేకాదు, మెటల్ కుళాయిలు కూడా చింతపండుతో తిరిగి కొత్తవాటిలా చేసుకోవచ్చు. కిచెన్ సింక్‌కి మరకలు పడటం చాలా మందికి తలనొప్పిని కలిగిస్తుంఉది. ఇలాంటి మరకలను శుభ్రం చేయడానికి కూడా చింతపండు ఉపయోగపడుతుంది. ఇందుకోసం కొంచెం చింతపండు, ఉప్పు ఉంటే చాలు.. సింక్‌ను సింపుల్ శుభ్రం చేసుకోవచ్చు. ముందుగా డ్రై సింక్‌పై కొద్దిగా ఉప్పు వేయండి. తర్వాత చింతపండు వేసి బాగా రుద్దాలి. ఆ తర్వాత నీటితో కడిగితే..సింక్ శుభ్రంగా మారుతుంది. అంతేకాదు.. కిచెన్ చిమ్నీ మురికిగా ఉండి ఇలా మరకలు పడితే చింతపండుతో శుభ్రం చేసుకోవచ్చు.

## మీరు ఫోన్‌కు అడిక్ట్ అయ్యారా..



కొద్దిసేపు ఫోన్‌కి దూరంగా ఉంటే చాలామందిలో వణుకు మొదలవుతుంటుంది. చెమటలు పట్టడం, తెలియని భయం ఉంటుంది. ఈ రోజుల్లో స్మార్ట్‌ఫోన్‌లు మన జీవితంలో ముఖ్యమైన భాగంగా మారాయి.ప్రతి చిన్న, పెద్ద పనికి మనం దానిపై ఆధారపడుతున్నాం. ఒక్క క్షణం కూడా ఫోన్‌కు దూరంగా ఉండటమే కష్టంగా తయారైంది పరిస్థితి. మొబైల్ ఫోన్ దగ్గర లేకుంటే ఆందోళన కూడా మొదలవుతుంది. ఇలాంటి సమస్యను తేలికగా తీసుకోకూడదు. వైద్య పరిభాషలో దీనిని నోమోఫోబియా అంటారు. ఇది ఒక రకమైన మానసిక రుగ్మత. మొబైల్ దగ్గర లేకపోతే ఆందోళన అనుభవించడం ప్రారంభమవుతుంది.శ్వాసలో మార్పు ఉంటుంది. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఆందోళన మరియు ఒత్తిడి కాకుండా, నోమోఫోబియా యొక్క అనేక ఇతర లక్షణాలు ఉండవచ్చు. నోమోఫోబియా ఇంకా అధికారికంగా మానసిక రుగ్మతగా పరిగణించబడలేదు, కాబట్టి దీనికి చికిత్స అందుబాటులో లేదు. అయితే, ఈ ఫోబియాను కొన్ని రకాల థెరపీ, కౌన్సెలింగ్‌తో అధిగమించవచ్చు.

## మీరు ఆహారం ఎంత సేపు తింటున్నారు?



ఆహారం వల్లనే చాలా సమస్యలు వస్తాయి. ఈ ఆహార అలవాట్లు మానవ శరీరాన్ని చాలా వరకు ఇబ్బంది పెడుతాయి. అయితే తినే ఆహారం మాత్రమే కాదు. తినే టైమ్ కూడా మీ ఆహారాన్ని ప్రభావితం చేస్తుంది.ఎంత సేపు తింటున్నారు? ఎంత తింటున్నారు? తినే ఆహారం ఎలా ఉంది అనే అంశాలు కూడా మీ ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయి. అందుకే ఆరోగ్యం పట్ల మీ ఆహార పాత్ర ఎక్కువగా ఉంటుందని గుర్తు పెట్టుకోండి. ఆహారం గబగబా తింటారు కొందరు. దీని వల్ల అజీర్ణం, కడుపు ఉబ్బరం, వికారం వంటి సమస్యలు వస్తాయి. ఇక ఇలాంటి ప్రక్రియనే ఎక్కువగా జరుగుతుంటే సమస్య మరింత పెరిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది. భోజనం చేసినప్పుడు కడుపు నిండిన భావన కలగడం చాలా ముఖ్యమని గుర్తు పెట్టుకోండి. అయితే కడుపు నిండినట్టు మెదడు నుంచి జీర్ణాశయానికి సమాచారం అందటానికి సుమారుగా ఇరవై నిమిషాల సమయం పడుతుంది అంటారు నిపుణులు.ఎక్కువగా తింటే కడుపు నిండిన భావన కలగకముందే ఎక్కువెక్కువ తినే ప్రమాదం లేకపోలేదు. దీని వల్ల బరువు పెరిగే అవకాశం ఉంటుంది. దీని వల్ల దీర్ఘకాలంలో జీర్ణకోశ సమస్యలు వస్తాయి. అధికంగా తిన్న ఆహారం జీర్ణాశయంలో ఎక్కువ సేపు ఉంటుందట. అయితే ఆహారం అరగడానికి సహాయం చేసే ఆమ్లాలు అంతసేపు జీర్ణాశయం లోపలి జిగురు పొర మీద ప్రభావం చూపుతూనే ఉంటాయట. పదిహేను నిమిషాలు అంతకంటే ఎక్కువ సేపు భోజనం చేసే వారితో పోలిస్తే ఐదు నిమిషాల్లోనే భోజనం ముగిస్తే జీర్ణకోశ సమస్యల ముప్పు 1.7 రెట్లు ఎక్కువ ఉంటుందని తెలుస్తోంది. ఇలాంటి వారిలో జీర్ణాశయం పెద్దగా అవడం వల్ల ఊబకాయం, ఆహారం చాలా సేపు జీర్ణాశయంలోనే ఉండటం, వికారం, వాంతులు వంటి సమస్యలు కూడా వచ్చే ప్రమాదం ఉందట. జీవక్రియ మార్పు వల్ల మధుమేహం ముప్పు కూడా వచ్చే అవకాశం ఉంది కాబట్టి మీ ఆహార అలవాట్లను కాస్త మార్చుకోవడం ఉత్తమం.

## మామిడి సీజన్‌లో చల్లగా
## ఇలా మ్యాంగో లస్సీ చేసుకోండి



వేసవి కాలానికి మరో పేరు కూడా ఉంది. అతే మామిడి కాయల సీజన్. ఎందుకంటే ఈ కాలంలోనే ఎక్కువగా మామిడి పండ్లు లభిస్తాయి. మళ్లీ ఎన్ని రసాయనాలు వేసి పెంచినా.. మామిడి పండ్లు రావు. ఈ సీజన్‌లో ప్రత్యేకంగా దొరికే మామిడి పండ్లను ఖచ్చితంగా తినండి. ఈ పండ్ల కోసం చిన్న వారి నుంచి పెద్ద వారి దాకా ఎంతో ఆశగా ఎదురు చూస్తారు. మామిడి పండులో ఎన్నో పోషకాలు కూడా ఉంటాయి కాబట్టి.. అస్సలు మిస్ చేయకండి. మామిడి పండుతో ఎన్నో రకాల వంటలు తయారు చేసుకోవచ్చు. వాటిల్లో ఈ మ్యాంగో లస్సీ కూడా ఒకటి. వేసవి కాలంలో చల్ల చల్లగా ఒక్క గ్లాస్ ఈ లస్సీ తాగండి. ఎంతో చల్లగా అనిపించడం ఖాయం. ఈ లస్సీ ఎంతో రుచిగా కూడా ఉంటుంది. మరి ఈ మ్యాంగో లస్సీని ఎలా తయారు చేస్తారు? ఇందుకు కావాల్సిన పదార్థాలు ఏంటో ఇప్పుడు చూద్దాం. మ్యాంగో లస్సీ తయారీకి కావాల్సిన పదార్థాలు: మామిడి పండ్లు, పెరుగు, కాచి చల్లార్చిన పాలు, డ్రై ఫ్రూట్స్ తరుగు, యాలకుల పొడి, చక్కెర లేదా తేనె. మ్యాంగో లస్సీ తయారీ విధానం: ఈ లస్సీ చేయాలంటే బాగా పండిన మామిడి పండ్లను తీసుకుని.. గుజ్జు అంతా తీసి ఒక గిన్నెలో వేయండి. ఈ గుజ్జును ఇప్పుడు మిక్సీ జ్యూస్ గిన్నెలో వేయండి. ఇదే గిన్నెలో పెరుగు, కాచి చల్లార్చిన పాలను కూడా వేసి ఒక్క సారి మిక్సీ తిప్పండి. ఆ తర్వాత చక్కెర లేదంటే తేనె, యాలకుల పొడి కూడా వేసి మరోసారి బ్లెండ్ తీసి.. ఓ బౌల్‌లోకి తీసుకోండి. దీన్ని కాసేపు ఫ్రిడ్జ్‌లో ఉంచి తాగడమే. తాగే ముందు డ్రైఫ్రూట్స్‌తో గార్నిష్ చేసుకోండి. అంతే ఎంతో రుచిగా ఉండే మ్యాంగో లస్సీ సిద్ధం. ఇంకెందుకు లేట్ మీరు కూడా ఓ సారి ట్రై చేయండి. ఇంటికి గెస్టులు వచ్చినప్పుడు కూడా దీన్ని తయారు చేసి పెట్టి ఇవ్వొచ్చు. అంతే కాదు ఈ లస్సీ తాగడం ఆరోగ్యానికి కూడా ఎంతో మంచిది. శరీరాన్ని చల్ల బరుస్తుంది.

## ఎంత కష్టపడినా డబ్బు నిలవడం లేదా



హిందూ క్యాలెండర్ ప్రకారం తెలుగు సంవత్సరంలో రెండవ నెల వైశాఖం. ఈ మాసంలో శ్రీమహావిష్ణువు, సంపదల దేవత అయిన లక్ష్మీ దేవిని పూజిస్తారు. శ్రీమహావిష్ణువును, లక్ష్మీదేవిని ప్రసన్నం చేసుకునేందుకు ఈ మాసం చాలా ప్రత్యేకమైనదని కూడా చెబుతారు. ఈ మాసంలో పూజలు చేయడం వల్ల మనిషికి ఉన్న కష్టాలు, బాధలు తొలగిపోతాయని మత విశ్వాసం. అచితే ఈ ఏడాది ఏప్రిల్ 24 నుంచి వైశాఖ మాసం ప్రారంభమై మే నెల 23వ తేదీతో ముగుస్తుంది. ఈ మాసంలో కొన్ని పరిహారాలను పాటిస్తే సంతోషం, శ్రేయస్సు లభిస్తుందని పురాణాలు చెబుతున్నాయి. అంతే కాదు లక్ష్మీదేవి శ్రీ మహావిష్ణువును పూజిస్తే ఆ వ్యక్తి కొద్ది రోజుల్లోనే ధనవంతులవుతారని నమ్ముతారు. వైశాఖ మాసంలో పాటించవలసిన నియమాలు, పద్ధతులు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. హిందూ మతంలో దానానికి ప్రత్యేక ప్రాధాన్యత ఉంది. పాపాలు పోగొట్టుకోవాలంటే వైశాఖ మాసంలో నువ్వులు, మామిడి, సత్తు, వస్త్రాలు దానం చేయాలి. వీటిని దానం చేయడం వల్ల పాపాలు నశిస్తాయని అంటారు.వైశాఖ మాసంలో వచ్చే అక్షయ తృతీయ రోజున బంగారం లేదా వెండితో చేసిన ఏదైనా వస్తువులను కొనండి. ఈ పవిత్రమైన రోజున బంగారం లేదా వెండిని కొనుగోలు చేయడం వల్ల ఇంట్లో ఆనందం, శ్రేయస్సు లభిస్తుందని మత విశ్వాసం. దేవతలు కూడా సంతోషిస్తారని పండితులు చెబుతున్నారు.వైశాఖ మాసంలో వేడి ఎక్కువగా ఉంటుంది. అందుకే పేదలకు చెప్పులు, గొడుగులు దానం చేయాలి. అలాగే జంతువులు, పక్షులకు ఆహారం, నీరు పెట్టాలి. ఈ పరిహారం జీవితంలో ఆనందాన్ని తెస్తుందని నమ్ముతారు.ఈ మాసంలో కంచు పాత్రలలో భోజనం చేయడం వల్ల సకల రోగాలు నయమవుతాయి. వైశాఖ మాసంలో బెల్లం దానం చేయడం ద్వారా పిత్రు దోషం నుండి ఉపశమనం పొందడమే కాకుండా ఆరోగ్య వరం కూడా లభిస్తుంది.వైశాఖ మాసంలో వచ్చే సోమవారం నాడు, శివునికి రుద్రాభిషేకం చేసి ఆయనకు ఇష్టమైన వస్తువులను సమర్పించండి. ఇలా చేయడం వల్ల మనిషి ఐశ్వర్యాన్ని పొందుతాడు. అలాగే కోరికలన్నీ నెరవేరుతాయి. గ్రంథాలలో, వైశాఖ మాసం అన్ని ఇతర మాసాలలోకెల్లా ఉత్తమమైనదిగా పరిగణిస్తారు. ఈ మాసంలో విష్ణువు అవతారాలైన పరశురాముడు, నరసింహ, వరాహ, కూర్మ అవతారాలను పూజిస్తారు. ఈ మాసంలో ప్రతిరోజూ 11 సార్లు ‘ఓం మాధవాయ నమః’ అనే మంత్రాన్ని జపించండి. ఇలా చేయడం వల్ల కుటుంబంలో ఉన్న కష్టాలన్నీ తొలగిపోయి ఇంట్లో ఐశ్వర్యం ఉంటుంది.

## త్వరలో చిన్న హైబ్రిడ్ కారు.. అందుబాటు ధరలోనే

### మారుతి చైర్మన్ ఆర్‌సీ భార్గవ



దేశీయ కార్ల తయారీలో అగ్రగామి సంస్థయైన మారుతి సుజుకీ.. చిన్న హైబ్రిడ్ కారుపై దృష్టి సారించింది. ఇప్పటికే పలు మాడళ్లను హైబ్రిడ్ వెర్షన్లలో విక్రయిస్తున్న సంస్థ..తాజాగా అధిక మైలేజీ ఇచ్చే చిన్న కారుపై దృష్టి సారించినట్లు మారుతి చైర్మన్ ఆర్‌సీ భార్గవ సూచనప్రాయంగా వెల్లడించారు. ఇందుకోసం తన సబ్సిడరీ సంస్థ సుజుకీ ప్రయత్నాలను వేగవంతం చేసినట్లు ఆయన చెప్పారు. ఎప్పటి లోగా విడుదల చేసేదానిపై ఆయన స్పష్టమైన సమాధానం ఇవ్వలేదు. ప్రస్తుతం టయోటా టెక్నాలజీతో తయారవుతున్న హైబ్రిడ్ కార్లు ధర అధికంగా ఉంటుందని, దీనివల్ల హైబ్రిడ్ కార్ల ధరలు ఎక్కువగా ఉంటున్నాయన్నారు. దీంతో తక్కువ ఖర్చుతో నడిచే హైబ్రిడ్ మాడళ్లను తీసుకురావాలనేది తమ ముఖ్య ఉద్దేశమని ఆయన వ్యాఖ్యానించారు. ఇందుకోసం చిన్నపాటి హైబ్రిడ్ కార్ల టెక్నాలజీపై సుజుకీ పనిచేస్తున్నదన్నారు.


**హైబ్రిడ్ కార్లపై జీఎస్టీ తగ్గించండి**

హైబ్రిడ్ కార్లపై జీఎస్టీని తగ్గించాలని భార్గవ కోరుతున్నారు. అప్పుడే దేశీయంగా అధిక మైలేజీని ఇచ్చే చౌక ధర కలిగిన హైబ్రిడ్ కార్లు అందుబాటులోకి వస్తాయన్నారు. ఎలక్ట్రిక్ వాహనాలపై 5 శాతం జీఎస్టీని విధిస్తుండగా, అదే హైబ్రిడ్ మాడళ్లపై మాత్రం 43 శాతం విధిస్తుండటంతో వీటి ధరలు అధికంగా ఉంటున్నాయని చెప్పారు. ప్రస్తుతం పెట్రోల్ కార్లపై 48 శాతం పన్ను విధిస్తున్న విషయం తెలిసిందే. హైబ్రిడ్ కార్లపై విధిస్తున్న జీఎస్టీని తగ్గించే విషయాన్ని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఆర్థిక మంత్రిత్వ శాఖ దృష్టికి తీసుకెళ్లారు. 2023-24లో 4.50 లక్షల సీఎన్‌జీ మాడళ్లను విక్రయించిన సంస్థ..ఈ ఏడాదిలో 6 లక్షలు లక్ష్యంగా పెట్టుకున్నట్లు భార్గవ వెల్లడించారు.

## బిజినెస్ ఐడియా అదుర్స్.. ఇంటికే వచ్చి పెంపుడు జంతువులను..

ఇటీవల కాలంలో అనేక ప్రాంతాల్లో పలువురు పెంపుడు జంతువులను పెంచుకునేందుకు ఇష్టపడుతున్నారు. కానీ కొంత మంది యజమానులు మాత్రం వాటిని సరైన రీతిలో పట్టించుకోవడం లేదు. దీంతో ఆ పెంపుడు జంతువులకు దుమ్ము పట్టి వెంట్రుకలు పెరిగి చిందర వందరగా తయారవుతున్నాయి. ప్రస్తుత బీజీ లైఫ్‌లో అనేక మంది వాటి కోసం సమయం కేటాయించడం లేదు. అయితే కొంత మంది మాత్రం వాటికి సమయానికి హెయిర్ కట్, స్నానం చేయించి పరిశుభ్రంగా ఉంచుతున్నారు. ఈ నేపథ్యంలోనే లూథియానాలో ఓ వ్యక్తి పెంపుడు జంతువులను తీర్చిదిద్దడం కోసం వినూత్నంగా ఆలోచించి ఓ వ్యాపారాన్ని ప్రారంభించారు. అది ఏంటంటే ఇంటి వద్దకే వచ్చి మీ పెంపుడు జంతువులను అందంగా తీర్చిదిద్దడం. అందుకోసం వారు ప్రత్యేక వ్యాన్‌ను సైతం సిద్ధం చేశారు. "హమ్ తుమ్ ఔర్ పూంచ్ పేరుతో పింక్ మొబైల్ గ్రూమింగ్ వ్యాన్ ఏర్పాటు చేసి అవసరం ఉన్న వారి ఇళ్లకు వెళ్లి జంతువులకు స్నానం చేయించడం లేదా హెయిర్ కట్ సహా అనేక సేవలను అందిస్తున్నారు. ఆ వ్యాన్‌లో షాంపూలు, బ్రష్‌లు, క్లిప్పర్లు, డ్రైయర్‌ల వరకు జంతువుల వస్త్రధారణకు సంబంధించిన అన్ని ఉపకరణాలు అందులో ఉన్నాయి.

# వాట్సప్ కొత్త ఫీచర్.. నెట్ లేకుండానే ఫైల్ షేరింగ్!




మెటా ఆధ్వర్యంలోని వాట్సప్ తన వినియోగదారులకు నెట్ అవసరం లేకుండానే ఫైల్ షేరింగ్ సదుపాయాన్ని కల్పించాలని యోచిస్తోంది. వాట్సప్ ఆఫ్‌లైన్ ఫైల్ షేరింగ్, ఇన్-యాప్ డయలర్‌తో సహా కొత్త ఫీచర్లను అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిసింది. ఆఫ్‌లైన్ ఫైల్ షేరింగ్‌కు సంబంధించి ఇప్పటికే బీటా వెర్షన్‌లో పరీక్షలు నిర్వహిస్తోంది. యాక్టివ్ ఇంటర్నెట్ కనెక్షన్ అవసరం లేకుండా ప్రస్తుతం వాట్సప్‌లో ఫైల్ షేర్ చేయడం కుదరదు. కానీ కొత్తగా తీసుకురాబోతున్న ఫీచర్‌తో ఇది సాధ్యం అవుతుంది. సమీపంలోని వాట్సప్ యూజర్లతో ఫొటోలు, వీడియోలు, డాక్యుమెంట్లు, ఇతర ఫైల్‌లను షేర్ చేసుకోవచ్చు. ఈ ఫీచర్ ప్రస్తుతం టెస్టింగ్ దశలో ఉంది. ఎంపిక చేసిన బీటా టెస్టర్‌లకు ఇప్పటికే దీన్ని అందుబాటులో ఉంచారు. ఫైల్ షేరింగ్ సేవలకు అవసరమైన డిస్కవరీ సెర్చ్‌ని ప్రారంభించడానికి వినియోగదారులు వాట్సప్‌లో అనుమతులు ఇవ్వాల్సి ఉంటుంది. ఈ ఫీచర్ గూగుల్‌కు చెందిన క్విక్ షేర్, యాపిల్‌లోని ఎయిర్‌డ్రాప్ మాదిరి పనిచేయనుంది. లోకల్ నెట్‌వర్క్ ద్వారా ఫైల్‌లను పంపవచ్చు. ఇందులో ఫైల్స్ ట్రాన్స్‌ఫర్ అయ్యేపుడు భద్రత కారణంగా సందేశాల మాదిరిగానే ఎండ్-టు-ఎండ్ ఎన్‌క్రిప్ట్ అవుతాయి.

**ఇన్-యాప్ డయలర్**

వాట్సప్ ఇన్-యాప్ కాల్ డయలర్‌ను విడుదల చేసే అవకాశం ఉన్నట్లు తెలిసింది. కాంటాక్ట్ లిస్ట్‌లో సేవ్‌చేయని నంబర్‌కు నేరుగా వాట్సప్‌కాల్ చేయడం కుదరదు. కానీ కొత్తగా తీసుకొస్తున్న ఫీచర్‌తో నంబర్ సేవ్‌లో లేకపోయినా నేరుగా వాట్సప్‌లో కాల్ చేసేలా, మెసేజ్ చేసేలా అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. అయితే ఈ ఫీచర్‌కు సంబంధించి కంపెనీ చేస్తున్న కార్యకలాపాలు ఏ దశలో ఉన్నాయో స్పష్టంగా తెలియరాలేదు.

# తెలంగాణలో కొత్త విమానాశ్రయాలు కష్టమే!



నాలుగు కోట్లకుపైగా జనాభా.. దేశానికి ఐటీ అడ్డా.. వ్యాక్సిన్‌లా తయారీలో ప్రపంచానికే దిక్సూచి.. అనేక అంతర్జాతీయ పరిశ్రమల కేంద్రం.. నిత్యం వేల సంఖ్యలో దేశ, విదేశీ ప్రయాణాలు.. ఇదీ తెలంగాణ రాష్ట్రం ఘనత. అయినా రాష్ట్రానికి విమానయానం గగనంగా మారింది. ఒకే ఒక్క ఎయిర్‌పోర్టు ద్వారా ప్రయాణాలు సాగించడం కష్టతరమవుతున్నది. రాష్ట్రంలో ఆరు కొత్త విమానాశ్రయాల ఏర్పాటుకు గత కేసీఆర్ సర్కారు ప్రతిపాదనలు పంపినా పదేండ్లుగా కేంద్రం నాన్చుడు ధోరణి అలంభిస్తున్నది. ఏపీలో ఏడు ఎయిర్‌పోర్టులు ఉండగా, తెలంగాణలో విమానాశ్రయాల ఏర్పాటులో కేంద్రం వివక్ష ప్రదర్శిస్తున్నది. కనీసం కార్యకలాపాలకు సిద్ధంగా ఉన్నవాటికి కూడా మోదీ సర్కారు అనుమతి ఇవ్వడం లేదు. ఇటు ఆదిలాబాద్, అటు భద్రాచలం వంటి మారుమూల ప్రాంతాల నుంచి కూడా ఎటైనా వెళ్లాలంటే శంషాబాద్‌కు రావాల్సిన దుస్థితి. రెండు గంటల ఢిల్లీ ప్రయాణానికి ఐదారు గంటలు కారులో ఎయిర్‌పోర్టుకు చేరుకోవాల్సిన పరిస్థితి. దేశంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లేందుకు డొమెస్టిక్ ఎయిర్‌పోర్టుల ఏర్పాటుకు రాష్ట్రంలో అన్ని అవకాశాలు ఉన్నప్పటికీ కేంద్రంలోని బీజేపీ సర్కారు తీవ్ర నిర్లక్ష్యం చూపుతున్నది.

**మూడు విమానాశ్రయాలకు ఏఏఐ సిఫారసు**

తెలంగాణ ఏర్పాటైన తర్వాత ప్రజల అవసరాలు, రాష్ట్ర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ఆరు కొత్త విమానాశ్రయాలను ఏర్పాటు చేయాలని నాటి ముఖ్యంత్రి కే చంద్రశేఖర్‌రావు నిర్ణయించారు. నిజామాబాద్ జిల్లా జక్రాన్‌పల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ, మహబూబ్‌నగర్ సమీపంలోని దేవరకొండలో గ్రీన్‌ఫీల్డ్ (కొత్తగా ఏర్పాటుచేయడం) ఎయిర్‌పోర్టులు, వరంగల్ జిల్లా మామునూరు, పెద్దపల్లి జిల్లా బసంత్‌నగర్‌తోపాటు ఆదిలాబాద్‌లో బ్రౌన్‌ఫీల్డ్ (ప్రస్తుతం ఉన్నవాటిని అభివృద్ధి చేయడం) ఎయిర్‌పోర్టులు అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. మామునూరు (వరంగల్), ఆదిలాబాద్, జక్రాన్‌పల్లిలో మాత్రమే టెక్నికల్లీ ఫీజబుల్ ఉన్నట్టు నివేదికలో పేర్కొన్నది. ఫీజబుల్ ఉన్న మూడు ఎయిర్‌పోర్టులను చిన్న విమానాల కోసం ప్రారంభించాలని, భూసేకరణ చేయాల్సిన అవసరం కూడా లేనందున వెంటనే ప్రారంభించుకోవచ్చని కూడా ఏఏఐ సిఫారసు చేసింది. అప్పటి సీఎం కేసీఆర్ పలుమార్లు కేంద్రానికి లేఖలు రాసినప్పటికీ, పౌరవిమానాశ్రయాల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా స్వయంగా హైదరాబాద్‌లో కేసీఆర్‌తో సమావేశమై ఎయిర్‌పోర్టుల ఏర్పాటునకు హామీ ఇచ్చినప్పటికీ ఇవి కార్యరూపం దాల్చలేదు.

## ఛేజింగ్‌లో అదే తడబాటు.. 'సన్‌రైజర్స్'కు వరుసగా రెండో ఓటమి




పదిహేడో సీజన్‌లో అత్యధిక స్కోర్‌తో చరిత్ర తిరగరాసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ ఛేజింగ్‌లో మరోసారి ఫెయిలయ్యింది. ఆర్సీబీపై 35 పరుగుల ఓటమిని ఓటమిని మర్చిపోక ముందు చెన్నై సూపర్ కింగ్స్ చేతితో కంగుతిన్నది. సొంత మైదానంలో తుషార్ దేశ్‌పాండే(4/27), పథిరన (2/27)లు ఆరెంజ్ ఆర్మీ హిట్టర్లకు ముకుతాడు వేశారు. 213 పరుగుల ఛేదనలో టాపార్డర్ చేతులెత్తేయగా.. సూపర్ కింగ్స్ 78 రన్స్ తేడాతో గెలిచింది. వరుసగా రెండు ఓటముల తర్వాత బ్యాటుతో, బంతితో అదరగొట్టిన చెన్నై ప్లే ఆఫ్స్ ఆశల్ని సజీవంగా ఉంచుకుంది. చెపాక్ స్టేడియంలో సీఎస్కే నిర్దేశించిన 213 పరుగుల ఛేదనలో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆది నుంచి తడబడింది. రికార్డు ఫిఫ్టీలు బాదిన ఓపెనర్లు ఓపెనర్ ట్రావిస్ హెడ్(10), అభిషేక్ శర్మ(15) మరోసారి నిరాశపరచగా.. తుషార్ దేశ్‌పాండే వేసిన రెండో ఓవర్లో.. రెండు బంతుల్లో హెడ్, ఇంప్యాక్ట్ ప్లేయర్‌గా వచ్చిన అన్మోల్‌ప్రీత్ సింగ్(0) ఔటయ్యారు. 21 పరుగులకే రెండు వికెట్లు పడినా.. ఓపెనర్ అభిషేక్, మర్క్‌రమ్(32)లు పట్టుదలగా ఆడారు.

**దేశ్‌పాండే మరోసారి..**


అంతలోనే.. దేశ్‌పాండే ఈసారి మరో షార్ట్ పిచ్ బంతితో అభిషేక్‌ను ఔట్ చేయగా.. నితీశ్ రెడ్డి(15)ను జడేజా వెనక్కి పంపి హైదరాబాద్‌ను మరింత కష్టాల్లోకి నెట్టారు. ఆ దశలో సన్‌రైజర్స్ గెలుపు భారాన్ని ఎడెన్ మర్క్‌రమ్(32), హెన్రిచ్ క్లాసెన్(20) భుజాలకెత్తుకున్నారు. కానీ, పథిరన సూపర్ యార్కర్‌తో మర్క్‌రమ్‌ను బౌల్డ్ చేయగా 85 పరుగులకే సగం వికెట్లు పడ్డాయి. గెలుపు ఆశలు సన్నగిల్లినా.. క్రీజులో క్లాసెన్ ఉన్నాడనే భరోసా.

కానీ, అప్పటికే రన్‌రేటు 17 దాటింది. ఆ తర్వాత బౌండరీలు కరువవ్వడంతో ఓవర్‌కు 20 కొట్టాల్సిన పరిస్థితి. ఆ దశలో పథిరన ఓవర్‌లో , క్లాసెన్(20), శార్దూల్ ఠాకూర్ ఓవర్లో అబ్దుల్ సమద్(19)లు వెనుదిరిగారు. దాంతో, సన్‌రైజర్స్ ఓటమి ఖాయమైపోయింది. షెహబాజ్ అహ్మద్(7), కమిన్స్(7) లు ఔట్‌కాగా హైదరాబాద్ 134 పరుగులకే కుప్పకూలింది.

**రుతురాజ్ కెప్టెన్ ఇన్నింగ్స్**

సొంత మైదానంలో చెన్నై సూపర్ కింగ్స్ బ్యాటర్లు వీరకొట్టుడు కొట్టారు. వరుస ఓటములతో ప్లే ఆఫ్స్ రేసులో వెనకబడ్డ వేళ.. సన్‌రైజర్స్ హైదరాబాద్ బౌలర్లను ఉతికేశారు. పసుపు జెర్సీలతో నిండిపోయిన స్టేడియాన్ని కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్(98), డారిల్ మిచెల్(52)లు అర్ధ శతకాలతో హోరెత్తించారు. దాంతో, చెన్నై 3 వికెట్ల నష్టానికి రన్స్ చేసింది. గైక్వాడ్, మిచెల్‌లు సెంచరీ భాగస్వామ్యంతో కొండంత స్కోర్‌కు గట్టి పునాది వేశారు. ప్రమాదకరంగా మారుతున్న ఈ జోడీని ఉనాద్కాట్ విడదీశాడు. మిచెల్ భారీ షాట్ ఆడి నితీశ్‌కు దొరికడంతో.. హమ్మయ్య అని కమిన్స్ సేన ఊపిరి పీల్చుకుంది. అయితే.. అప్పటికీ గైక్వాడ్, మిచెల్‌లు చెన్నై స్కోర్ 120 దాటించారు. ఆ తర్వాత వచ్చిన శివం దూబే(39) నిర్దాక్షిణ్యంగా విరుచుకుపడ్డాడు. కమిన్స్, ఉనాద్కాట్, కమిన్స్ ఓవర్లో సిక్సర్లు దంచేయగా .. ఐపీఎల్ రికార్డు బ్రేకరకు సీఎస్కే భారీ టార్గెట్ అప్పజెప్పింది.

## జాక్స్ సూపర్ సెంచరీ.. కోహ్లీ ఫిఫ్టీ.. ఆర్సీబీకి మూడో విజయం



పదిహేడో సీజన్‌లో తడబడిన రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ఘన విజయం సాధించింది. గుజరాత్ టైటాన్స్‌ను వాళ్ల సొంతగడ్డపైనే 9 వికెట్లతో చిత్తు చేసింది. ఆకాశమే హద్దుగా ఆడిన ఆల్‌రౌండర్ విల్ జాక్స్(100 నాటౌట్) సెంచరీతో బెంగళూరును గెలిపించాడు. దాంతో, ఆర్సీబీ ఖాతాలో మూడో విక్టరీ చేరింది. రన్ మెషీన్ విరాట్ కోహ్లీ(70 నాటౌట్) సైతం హాఫ్ సెంచరీతో కదం తొక్కగా 200 పరుగుల లక్ష్యాన్ని15.5 ఓవర్లకే ఛేదించింది. భారీ ఛేదనలో ఓపెనింగ్ జోడీ మళ్లీ విఫలమైంది. పవర్ ప్లేలోనే ఆర్సీబీ తొలి వికెట్ పడింది. ఓపెనర్ ఫాఫ్ డూప్లెసిస్(24) భారీ షాట్ ఆడి ఔటయ్యాడు. సాయి కిశోర్ ఓవర్లో బౌండరీ వద్ద విజయ్ శంకర్ చేతికి చిక్కాడు. దాంతో, 40 పరుగుల వద్ద ఆర్సీబీ తొలి వికెట్ కోల్పోయింది.

**బౌండరీల మోతతో..**

డూప్లెసిస్ వెనుదిరిగాక ఫామ్‌లో ఉన్న విల్ జాక్స్ క్రీజులోకి వచ్చాడు. కోహ్లీ జతగా జాక్స్ ఓ రేంజ్‌లో ఆడాడు. అర్ధ శతకం తర్వాత గేర్ మార్చిన జాక్స్.. కోహ్లీని నాన్ స్ట్రయికింగ్‌కు పరిమితం చేశాడు. రెండో వికెట్‌కు 133 రన్స్ జోడించి గుజరాత్‌కు ఓటమి ఖాయం చేశాడు.రషీద్ ఖాన్ వేసిన 16వ ఓవర్లో జాక్స్ మరింత రెచ్చిపోయాడు. వరుసగా 6, 6, 4, 6, 6 బాదేసి శతకం పూర్తి చేసుకున్నాడు. దాంతో, ఆర్సీబీ 9 వికెట్లతో గెలుపొందింది.

**సుదర్శన్, షారుఖ్ దంచగా..**

తొలుత ఆడిన గుజరాత్ టైటాన్స్ భారీ స్కోర్ చేసింది. సొంత గడ్డపై యువకెరటం సాయి సుదర్శన్(84 నాటౌట్), చిచ్చరపిడుగు షారుఖ్ ఖాన్(58)లు హాఫ్ సెంచరీలతో కదం తొక్కారు. 45 పరుగులకే రెండు వికెట్లు పడినా.. వీళ్లిద్దరూ బౌండరీలతో చెలరేగారు. చివర్లో డేవిడ్ మిల్లర్(26 నాటౌట్) సైతం బ్యాట్ ఝులిపించడంతో గుజరాత్ నిర్ణీత ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 200 రన్స్ కొట్టింది.

# స్పోర్ట్స్

## పాక్ పరిమిత ఓవర్ల క్రికెట్ జట్టు హెడ్ కోచ్‌గా సౌతాఫ్రికా దిగ్గజం




పాకిస్తాన్ పరిమిత ఓవర్ల (వన్డే, టీ20) క్రికెట్ జట్టు హెడ్ కోచ్‌గా సౌతాఫ్రికా దిగ్గజ ఆటగాడు గ్యారీ కిర్‌స్టెన్ ఎంపికయ్యాడు. ఈ విషయాన్ని పాక్ క్రికెట్ బోర్డు అధికారికంగా వెల్లడించింది. పాక్ టెస్ట్ జట్టుకు ఆసీస్ మాజీ స్పీడ్‌స్టర్ జేసన్ గిలెస్పీ హెడ్ కోచ్‌గా వ్యవహరిస్తాడని పీసీబీ ప్రకటించింది. మూడు ఫార్మాట్లలో అసిస్టెంట్ కోచ్‌గా మాజీ ఆల్‌రౌండర్ (పాక్) ఉంటాడని పేర్కొంది. మే 22 నుంచి ప్రారంభమయ్యే ఇంగ్లండ్ టీ20 సిరీస్‌తో కిర్‌స్టెన్ పాక్ కోచింగ్ బాధ్యతలు చేపడతాడని తెలుస్తుంది. ఇంగ్లండ్ సిరీస్‌లో పాక్ నాలుగు టీ20లు ఆడుతుంది. అక్కడి నుంచి పాక్ జట్టు నేరుగా వరల్డ్‌కప్ వేదిక అయిన యూఎస్‌ఏకు బయల్దేరుతుంది. కాగా, 2023 వన్డే వరల్డ్‌కప్ తర్వాతి నుంచి పాక్ జట్టుకు రెగ్యులర్ హెడ్ కోచ్ లేడు. ఆ వరల్డ్‌కప్‌లో పాక్ జట్టు పేలవ ప్రదర్శన నేపథ్యంలో పీసీబీ అప్పటి ప్రధాన కోచ్ గ్రాంట్ బ్రాడ్‌బర్న్, టీమ్ డైరెక్టర్ మిక్కీ ఆర్థర్, బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్, బ్యాటింగ్ కోచ్ ఆండ్రూ పుట్టిక్‌లను తొలగించింది. ఈ మెగా ఈవెంట్ తర్వాత పాక్ ప్రీమియర్ బ్యాటర్ బాబర్ అజామ్ కూడా కెప్టెన్సీ నుండి తొలగించబడ్డాడు. వైట్ బాల్ కెప్టెన్‌గా షాహీన్ షా అఫ్రిది, టెస్ట్ జట్టు కెప్టెన్‌గా షాన్ మసూద్ ఎంపికయ్యారు. అయితే ఇటీవలి పరిణామాల నేపథ్యంలో పీసీబీ తిరిగి బాబర్ ఆజమ్‌ను పరిమిత ఓవర్ల జట్టు కెప్టెన్‌గా నియమించింది. కిర్‌స్టెన్ విషయానికొస్తే.. రిటైర్మెంట్ అనంతరం ఫుల్‌టైమ్ కోచ్‌గా సెటిల్ అయిన కిర్‌స్టెన్ దేశ విదేశాల్లో చాలా జట్లకు కోచ్‌గా పని చేశాడు. కిర్‌స్టెన్ టీమిండియా 2011 వన్డే వరల్డ్‌కప్ గెలిచినప్పుడు హెడ్ కోచ్‌గా ఉన్నాడు. ఈ సౌతాఫ్రికా మాజీ ఆల్‌రౌండర్ ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్ హెడ్ కోచ్‌గా పని చేస్తున్నాడు. 56 ఏళ్ల కిర్‌స్టెన్ సౌతాఫ్రికా తరఫున101 టెస్టులు, 185 వన్డేలు ఆడి 14000 పైచిలుకు పరుగులు చేశాడు. కిర్‌స్టెన్ గతంలో సొంత జట్టుకు కూడా కోచ్‌గా పని చేశాడు.

# సాయి దుర్గ తేజ్ కొత్త సినిమాపై క్రేజీ అప్‌డేట్



విరూపాక్ష సినిమాతో గ్రాండ్ కామ్‌బ్యాక్ ఎంట్రీ ఇచ్చాడు సాయి దుర్గ తేజ్ ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి టాక్‌తోపాటు వసూళ్లు రాబట్టింది. ఈ మెగా హీరో విరూపాక్ష తర్వాత పవన్‌కల్యాణ్‌తో కలిసి బ్రో సినిమాలో మెరిశాడు. ఈ రెండు సినిమాల తర్వాత సాయిదుర్గతేజ్ చేస్తున్న ప్రాజెక్ట్‌పైనే ఇప్పుడు అందరి ఫోకస్ పడ్డది. సాయిదుర్గతేజ్ నెక్స్ట్ పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో సినిమా చేస్తున్నాడు. ఈ మూవీని హనుమాన్ నిర్మాత నిరంజన్ రెడ్డి తెరకెక్కిస్తున్నారు. డెబ్యూ డైరెక్టర్ రాకేశ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు. 1940 బ్యాక్‌డ్రాప్ కథాంశంతో రాబోతున్న ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్నట్టు సమాచారం. విరూపాక్ష తర్వాత కొత్త సినిమాకు సంబంధించిన అప్‌డేట్ ఇవ్వని సాయి దుర్గ తేజ్ షూటింగ్ అప్‌డేట్ వార్త ఇప్పుడు నెట్టింట హల్ చల్ చేస్తోంది. తాజా టాక్ ప్రకారం ఈ ఏడాది జులై సెట్స్‌పైకి వెళ్లనుంది. లాంగ్ బ్రేక్ తర్వాత మళ్లీ మేకప్ వేసుకునేందుకు రెడీ అవుతుండటంతో ఫుల్ ఖుషీ అవుతున్నారు అభిమానులు, ఫాలోవర్లు.



# సింగిల్‌గా ఉండేందుకు నేను శింబునా?

ఎల్లవేళలా సింగిల్‌గా ఉండేందుకు నేను ఏమైనా శింబునా? అని హీరో సంతానం అంటున్నారు. ఆయన హీరోగా నటించిన తాజా చిత్రం 'ఇంగ నాన్‌దాన్ కింగు' వచ్చే నెల పదో తేదీన విడుదలకానుంది. సంతానం సరసన ప్రియాలయ నటించగా, ఇతర పాత్రల్లో తంబి రామయ్య, వివేక్ ప్రసన్న, బాల శరవణన్, మునీష్ కాంత్, మారన్, శేషు, స్వామినాథన్, కూల్ సురేష్ తదితరులు కనిపించనున్నారు. గోపురం ఫిలిమ్స్ పతాకంపై తెరకెక్కిన ఈ చిత్ర ట్రైలర్‌ను తాజాగా మేకర్స్ రిలీజ్ చేశారు. 'నడిగర్ సంఘం భవన నిర్మాణం పనులు పూర్తి చేశాకే వివాహం చేసుకుంటానని చెప్పడానికి నేనేమైనా విశాల్‌నా.? ఎప్పుడూ సింగిల్‌గా సరదాగా తిరిగేందుకు నేనేమైనా శింబు నా' అంటూ హీరో సంతానం చెప్పే పంచ్ డైలాగులు, తంబిరామయ్య కామెడీ టైమింగ్ ట్రైలర్‌లో ప్రధానంగా చూపించారు. సినిమా పూర్తిగా హాస్యభరితంగా తెరకెక్కించినట్టుగా తెలుస్తోంది. డి.ఇమ్మాన్ నేపథ్య సంగీతం ట్రైలర్‌లో స్పష్టంగా తెలుస్తుంది. ట్రైలర్ చివరిలో హీరో యాక్షన్ సన్నివేశాలు ప్రేక్షకులను అలరించేలా ఉన్నాయి. ఈ సందర్భంగా సంతానం మాట్లాడుతూ.. మరో మంచి కామెడీ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నందుకు సంతోషంగా ఉంది. ఇందులో సరదాకి మాత్రమే కొన్ని డైలాగ్స్ ఉంటాయి తప్పితే.. ఎవరినీ టార్గెట్ చేసి రాసినవి మాత్రం కాదు. ఇందులో తంబిరామయ్య కామెడీ టైమింగ్ చాలా బాగుంటుంది. నన్ను ఆదరిస్తున్న ప్రేక్షకులకు, చిత్ర దర్శకనిర్మాతలకు నా ధన్యవాదాలని అన్నారు.

# నెట్టింట సెగలు పుట్టిస్తున్న నయనతార.. ట్రెండింగ్‌లో విజువల్స్

చంద్రముఖి 2 సినిమాతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైంది కన్నడ భామ నయనతార ఆ తర్వాత తెలుగు, తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో స్టార్ హీరోలతో సినిమాలు చేస్తూ వన్ ఆఫ్ ది లీడింగ్ హీరోయిన్‌గా కొనసాగుతోంది. లేడీ సూపర్ స్టార్‌గా కోట్లాదిమంది అభిమానులను సంపాదించుకున్న నయన్‌కు సోషల్ మీడియాలో ఫాలోయింగ్ ఎక్కువేనని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు.

ఈ భామ తాజాగా నెట్టింట తన ఆధీనంలోకి తీసుకుంది. %+ు్రాశీషవతీూఱర్% 2024 ఈవెంట్‌లో బ్లాక్ డ్రెస్‌లో హాట్ హాట్‌గా దర్శనమిచ్చి టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది. బ్లాక్ కాస్ట్యూమ్స్‌లో ఎద అందాలను చూపిస్తూ కుర్రకారుకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న స్టిల్స్ ఇప్పుడు నెట్టింటిని షేక్ చేస్తున్నాయి. నయనతార ప్రస్తుతం తమిళంలో 1960 సినిమాల్లో నటిస్తోంది. ప్రస్తుతం నయనతార మాలీవుడ్ యాక్టర్ నివిన్ పౌలీ నటిస్తోన్న డియర్ స్టూడెంట్స్ చిత్రంలో కీలక పాత్రలో నటిస్తోంది. నయనతారకు స్వాగతం పలుకుతూ డియర్ స్టూడెంట్స్ టీం ఓ వీడియోను షేర్ చేయగా.. నెట్టింట వైరల్ అవుతోంది. నయన్ మరోవైపు ఇప్పటికే రెండు సినిమాల్లో నటిస్తుండగా.. వీటిలో షూటింగ్ పూర్తి చేసుకుంది. మరో సినిమా 1960 చిత్రీకరణ దశలో ఉంది.



## 'నా ప్రియసఖి పరిణీతి' అంటూ...

## తన భావాలకు అక్షర రూపం ఇచ్చాడు

పరిణీతి చోప్రా పాపులర్ అవుతున్న సమయంలోనే సినిమాలకు బ్రేక్ ఇచ్చి, 'ఆప్' నేతతో వివాహబంధంలోకి అడుగుపెట్టింది. ప్రసిద్ధ బాలీవుడ్ దర్శకుడు ఇంతియాజ్ అలీ తీసిన 'అమర్ సింగ్ చమ్కీలా'తో సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించి... అదిరిపోయే హిట్ కొట్టింది. ఈ సందర్భంగా ఈ ముద్దుగుమ్మ పంచుకున్న ముచ్చట్లివి... 'అమర్ సింగ్ చమ్కీలా'లో నటించే అవకాశం ఎలా వచ్చిందంటే... రెండేళ్ల క్రితం నేను కరణ్ జోహార్ పుట్టినరోజు వేడుకకు వెళ్తున్న సమయంలో దర్శకుడు ఇంతియాజ్ అలీ నుంచి ఫోన్ వచ్చింది. హీరో దిల్జీత్, రెహమాన్ సర్ కూడా జూమ్ కాల్‌లో ఉన్నారు. మీతో ఇప్పుడు మాట్లాడొచ్చా? అని అడిగారు. నిజానికి నేను అప్పుడు కారులో ఉన్నా. ట్రాఫిక్‌లో చిక్కుకున్నా. 'పాటలు పాడడం వచ్చా?' అని రెహమాన్ అడిగారు. పాడటమంటే నాకు చాలా ఇష్టమని చెప్పా. వెంటనే 'దమా దమ్ మస్త్ కలందర్' పాట పాడమన్నారాయన. నేను చాలా జాలీగా పాడేశా. అలా ఆ చిత్రంలోని పాటలన్నీ పాడే అవకాశంతో పాటు అనుకోకుండా నటించే అవకాశం కూడా వచ్చింది. నిజానికి ఆ సినిమాలో నేను పాడిన పాటలే నన్నందులో నటించేలా చేశాయని చెప్పాలి. తాజాగా ఒక వేదికపై సంగీత ప్రదర్శన కూడా ఇచ్చాను. 'అమర్ సింగ్ చమ్కీలా' చిత్రీకరణ సమయంలో నా సహనటుడు దిల్జీత నా పాటలు విని లైవ్ పర్ఫార్మెన్స్ ఇవ్వమని అన్నారు. మావారు కూడా పాడమని ప్రోత్సహించడంతో... మొత్తానికి నాకెంతగానో ఇష్టమైన సంగీత ప్రపంచం లోకి అడుగుపెట్టా. చిత్ర పరిశ్రమలో లైవ్ పర్ఫార్మెన్స్‌లు ఇస్తూ, నటించే కథానాయికలు ఎవరూ లేరు. ఆ ఘనత నాకే దక్కిందని చెప్పాలి. అభిమానుల నుంచి అందుకున్న కానుకల్లో ప్రత్యేకమైనవి అంటే మాత్రం... ఓ అభిమాని మా ఇంటికి ఒక స్పెషల్ గిఫ్ట్ బాక్స్ పంపించాడు. తెరిచి చూస్తే... అందులో ఒక జత కమ్మలు, తాజ్‌మహల్ మెమొంటోతో పాటు, ఒక రొమాంటిక్ ప్రేమలేఖ కూడా ఉంది. 'నా ప్రియసఖి పరిణీతి' అంటూ మొదలెట్టి తన మనసులోని భావాలకు అక్షరరూపం ఇచ్చాడు.



Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com